teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దినపత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 380 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 24 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## యాదాద్రిలో నిత్య కల్యాణోత్సవం సేవలు తిరిగి ప్రారంభం

**ఆలయ అధికారుల వెల్లడి**

యాదాద్రి, మే 23 (తీన్మార్ న్యూస్): యాదాద్రి వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక. నిత్య కల్యాణోత్సవం సేవలు తిరిగి ప్రారంభం కానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా

మిగతా 2 లో



# ముసుగు వేషాలకు.. వేలుతో ఓటు పోటు

**చదుకున్నోడికి తెల్వదా చాకిరీకి.. సేవకి తేడా..!**

**ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు పోటీ..?**

**పట్టభద్రుల ఓట్లలో పట్టు ఎవరిది..?**

**చదువు ఏమైనా పట్టబద్ధుని చూపు పదిలమే**

వరంగల్, మే 23 (తీన్మార్ న్యూస్): వరంగల్, ఖమ్మం,:నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక తీన్మార్ మల్లన్నకు అంత ఈజీ కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన ఆయన తన ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీనే ఎదుర్కొనున్నారు. బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్, నిరుద్యోగుల్లో విశేష ఆదరణ ఉన్న అశోక్ ల నుంచి తీన్మార్ మల్లన్నకు టఫ్ కాంపిటీషన్ ఉండనుంది. బిజెపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు. ఆయన బిట్స్ ఫీలాని విద్యార్థి. రాకేష్ రెడ్డి బిజెపి నుంచి బీఆర్ఎస్ లో చేరినప్పటికీ

మిగతా 2 లో








## ఆఫీసర్లకు తలనొప్పిగా గవర్నమెంట్ స్కూల్ యూనిఫామ్స్

మహిళా సంఘాలకు ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ బాధ్యత

ఒక్కో జతకు రూ. 50 ఖరీదు ఖరార్ చేసిన సర్కార్

కుట్టు కూలీగా రేటు గిట్టదంటున్న టైలర్లు

**గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ యూనిఫామ్స్‌కు సంబంధించి కుట్టుకూలీ విషయం ఆఫీసర్లకు తలనొప్పిగా మారింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగామ సమగ్ర శిక్షణ పేరిట రాష్ట్రంలోని 1 నుంచి ఇంటర్ వరకు చదువుతున్న స్టూడెంట్లకు ఈ ఏడాది రెండు జతల యూనిఫామ్స్ అందించనున్నారు.**

హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ సారి మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. క్లాత్‌ను ప్రభుత్వమే సప్లై చేస్తుండగా, కుట్టు కూలీగా ఒక్కో జతకు రూ.50 నిర్ణయించారు. కానీ ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే పిల్లల

మిగతా 2 లో



మా అభ్యర్థి బిట్స్ పిలానీ..

## అక్కడున్నది పల్లీ బఠాణి

**ఎమ్మెల్సీ అభ్యర్థులపై కేటీఆర్ హాట్ కామెంట్స్**

**రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో చదివితే.. మల్లన్న ఎం చదవలేదా..?**

**పల్లీ బఠాణి స్థాయి చదువు కలిగినవాడేమీ కాదు**

హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎలక్షన్ హీట్ తగ్గడం లేదు. గతేడాది చివర్లో అసెంబ్లీ ఎన్నకలతో మొదలైన పొలిటికల్ వార్ ఇంకా కొనసాగుతూనే వుంది. నాయకుల మధ్య మాటలయుద్ధం ఆగకుండా సాగుతోంది. తాజాగా పార్లమెంట్ ఎన్నికలు ముగిసింది అనుకుంటుండగానే నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపఎన్నిక వచ్చింది. దీన్ని కూడా ప్రధాన పార్టీలు సీరియస్ గా తీసుకోవడంతో వాడీవేడిగా రాజకీయాలు సాగుతున్నాయి. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో అధికార కాంగ్రెస్ చింతపండు నవీన్ అలియాస్

మిగతా 2 లో



## వేలాదిమంది కూలీలకు వేతనాలు అందక ఇబ్బందులు

**జాబ్‌కార్డుల అనుసంధాన ప్రక్రియలో సాంకేతికపర సమస్య**

**ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లో కనిపించని పలు కుటుంబాల ఉపాధిహామీ వివరాలు**

తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): సాఫ్ట్‌వేర్ మార్పిడి సందర్భంలో తొలగించిన జాబ్‌కార్డుల్లోని కూలీలకు ప్రస్తుతం బ్యాంకు అకౌంట్ కష్టాలొచ్చిపడ్డాయి. పథకం సాఫ్ట్‌వేర్ మార్పిడి సందర్భంలో కొన్ని జాబ్‌కార్డుల అనుసంధాన ప్రక్రియలో

మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

నగరంలో చాలా చోట్ల నాణ్యత లేని ఆహారమే వడ్డన

ఏప్రిల్ 16 నుంచి 90 చోట్లలో రెయిడ్స్

హోటల్స్, రెస్టారెంట్లు, బార్ లలో నాణ్యత లోపాన్ని గుర్తించిన అధికారులు




హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. స్టేట్ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి హొటళ్లు, రెస్టారెంట్లు, బార్‌లు, పబ్‌లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో దిమ్మతిరిగే విషయాలు బయటకు వస్తున్నాయి. పేరొందిన హొటల్స్, రెస్టారెంట్లు మొదలు బార్‌లు, పబ్‌ల వరకు నాణ్యత లేని ఆహారం వండి వడ్డిస్తున్నట్టు

మిగతా 2 లో

రాష్ట్రంలోని ప్రతీ బడీ ఒక అమ్మ ఒడిలా

## మార్పుకు ప్రణాళికలు

**పాఠశాలల ఆలనా పాలనకు సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం**

**ప్రస్తుత విద్యా సం. నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో అమలుకు రేవంత్ నిర్ణయం**

హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రతీ బడీ ఒక అమ్మ ఒడిలా ఉండేలా ప్రభుత్వ పాఠశాలల ఆలనా పాలన కోసం సర్కారు సరికొత్త ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బాగోగులను పట్టించుకునే బాధ్యతను అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో





## నేటి నుండి ప్రారంభంకానున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభంమైనవి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఇప్పటికే ఆయా కళాశాలల విద్యార్థులకు హాల్ టికెట్లు కూడా అందజేశారు. నేటి నుంచి జూన్ 3వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

మిగతా 2 లో

## బొగ్గు రవాణా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్

**రాష్ట్రంలో 207.80 కిమీ నూతన బ్రాడ్ గేజ్ నిర్మాణానికి అడుగులు**

**భూసేకరణ చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఆదేశాలు**




తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): పెద్దపల్లి జిల్లా రామగుండం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రైల్వే స్టేషన్ల మధ్య ప్రత్యేక రైల్వే బొగ్గు రవాణా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో 207.80 కి.మీ. మేర నూతనంగా బ్రాడ్ గేజ్ నిర్మించాలని అందుకు తక్షణమే పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,

మిగతా 2 లో

## బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం త్వరలో కొత్త టెక్నాలజీ

**కొత్త సాఫ్ట్ వేర్ ను రూపొందించే పనిలో అధికారులు**

**అక్రమాలపై అధికారులు సీరియస్**



తెలంగాణ బ్యూరో, మే 23 (తీన్మార్ న్యూస్): ఇక ముందు బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం సిటిజన్స్ ఆఫీసులు, మీ సేవ సెంటర్ల చుట్టూ తిరగకుండా బల్దియా త్వరలో కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తేనుంది. ఇందుకు కొత్త సాఫ్ట్ వేర్ ను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. సర్టిఫికెట్ల కావాలనుకునే సిటిజన్స్ నేరుగా స్మార్ట్ ఫోన్ల నుంచే అప్లై చేసుకునేందుకు వీలుగా టెక్నాలజీని తయారు చేస్తున్నారు. అప్లై చేసిన తర్వాత అధికారులు వెరిఫికేషన్ చేశాక ఫోన్ కు మెసేజ్ వెళ్లడం, ఆ తర్వాత మీసేవకు వెళ్లి నామినల్ ఫీజు చెల్లించి ప్రింట్ తీసుకునేలా చర్యలు

మిగతా 2 లో

## ఆర్టీసీ అధికారికంగా కొత్త లోగోను సంస్థ రిలీజ్ చేయలేదు

**ఆ లోగోతో టీజీఎస్ఆర్టీసీ సంస్థకు ఎలాంటి సంబంధం లేదు**

**సోషల్ మీడియా ప్రచారాన్ని ఖండించిన ఎండీ వీసీ సజ్జనార్**




హైదరాబాద్, మే 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పేరును టీజీఎస్ఆర్టీసీగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మార్చేసింది. అధికారికంగా బుధవారం రోజు దీనిపై సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, టీజీఎస్ఆర్టీసీ పై సోషల్ మీడియాలో జరుగుతున్న ఓ ప్రచారాన్ని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తీవ్రంగా ఖండించారు. దీనిపై టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో ఒకటి వైరల్ అవుతోంది. అయితే, ఆ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటి వరకు అధికారికంగా కొత్త లోగోను

మిగతా 2 లో

# మా అభ్యర్థి బిట్స్ పిలానీ.. అక్కడున్నది పల్లీ బఠాణి

**మొదటి పేజీ తరువాయి**

తీన్మార్ మల్లన్నను బరిలోకి దింపింది. ఇక బిఆర్ఎస్ ఏనుగుల రాకేష్ రెడ్డి, బిజెపి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పోటీలో నిలిపింది. ఇప్పటికే వీరంతా నామినేషన్లు దాఖలు చేసి ముమ్మర ప్రచారం చేసుకుంటున్నారు. మే 27న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే తమ అభ్యర్థిని, కాంగ్రెస్ అభ్యర్థిని పోలుస్తూ ఆసక్తికర కామెంట్స్ చేసారు. మా అభ్యర్థి బిట్స్ పిలానీ.. అక్కడున్నది పల్లీ బఠాణి' అంటూ కేటీఆర్ చేసిన మాస్ ట్రోలింగ్ తెగ వైరల్ గా మారింది. కేటీఆర్ కామెంట్స్ తర్వాత నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీచేస్తున్న అభ్యర్థుల ఎడ్యుకేషన్ పై చర్చ మొదలైంది. ముఖ్యంగా బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో చదువుకున్నాడని కేటఆర్ మాటల ద్వారా ప్రజలకు తెలిసింది. రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ మరియు మాస్టర్స్ ఇన్ మేనేజ్ మెంట్ స్టడీస్ చదివారు. కాలేజీ రోజుల్లోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న రాకేష్ స్టూడెంట్ యూనియన్ నాయకుడిగా ఎదిగాడు. ఆ తర్వాత కొంతకాలం ఉద్యోగం చేసినా 2013 లో రాజకీయ రంగప్రవేశం చేసాడు. బిజెపి నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించినా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అతడికి పోటీచేసే అవకాశం దక్కలేదు. దీంతో బిఆర్ఎస్ లో చేరిపోయిన రాకేష్ రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారు.

## రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో చదివితే.. మల్లన్న ఎం చదవలేదా..?

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) కూడా కేటీఆర్ అన్నట్లుగా పల్లీ బఠాణి స్థాయి చదువు కలిగినవాడేమీ కాదు. భువనగిరి జిల్లాకు చెందిన మల్లన్న ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంఏ పొలిటికల్ సైన్స్, జెఎన్టీయు నుండి ఎంబిఏ పూర్తిచేసాడు. అనంతరం పలు మీడియా సంస్థల్లో పనిచేసిన అతడు రాజకీయాల్లో అడుగుపెట్టాడు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలిచాడు.

# రాష్ట్రంలోని ప్రతీ బడీ ఒక అమ్మ ఒడిలా మార్పుకు ప్రణాళికలు

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించారు.సీఎం ఆదేశాల ప్రకారం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. కమిటీల్లో ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షులు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ప్రతీ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు. ఇకపై పాఠశాలల్లో జరిగే ప్రతీ పనిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం తోనే చేపట్టనున్నారు. సంబంధిత కార్యాచరణను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. పాఠశాలల్లో అవసరమయ్యే తక్షణ పనులను గుర్తించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.25 వేలలోపు ఖర్చయ్యే పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చేపడతాయి. అంతకు మించి రూ.లక్ష వరకు ఖర్చయ్యే పనులకు ఎంపీడీవో రూ.లక్ష దాటిన పనులకు జిల్లా కలెక్టర్ల అనుమతిలో చేపట్టాల్సి ఉంటుంది.పాఠశాలల్లో కిటికీలు, తలుపులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతులను ఆయా కమిటీలు చేపట్టనున్నాయి. ఇందుకవసరమైన దాదాపు రూ.600 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. సంఘాల మహిళలపై భారం పడకుండా ఆదర్శ కమిటీలు చేపట్టే పనులకు రూ.25 వేలు అడ్వాన్సుగా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటితోపాటు పాఠశాల విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలను కుట్టే పనులను కూడా సర్కారు స్వయం సహాయక సంఘా లకే అప్పగించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందనీ, తల్లుల పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే ఆడ పిల్లల సంఖ్య కూడా పెరుగు తుందని భావిస్తోంది. తద్వారా ప్రయివేటు బడు లపై మోజును తగ్గించట మేగాక నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించటంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేస్తోంది.

# వేలాదిమంది కూలీలకు వేతనాలు అందక ఇబ్బందులు

**మొదటి పేజీ తరువాయి**

సాంకేతికపరమైన సమస్య ఉత్పన్నమైంది. ఎల్లో, ఆరెంజ్, రెడ్ మార్క్‌తో ఉన్న జాబ్‌కార్డుల్లోని కూలీలకు చెందిన బ్యాంక్ అకౌంట్, ఆధార్ సీడింగ్ అప్‌డేషన్ టెక్నికల్ సిబ్బంది సరిచేయాల్సి ఉంది. అయితే రోజువారి లక్ష్యాన్ని తగ్గించుకునేందుకు రెడ్ సింబల్ జాబ్‌కార్డులను తీసేసి, మిగతా వాటిని రాగాస్ సాఫ్ట్‌వేర్ నుంచి జాబ్‌కార్డులను నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసీ) సాఫ్ట్‌వేర్‌లోకి అనుసంధానం చేశారు. రాగాస్ నుంచి 2022లో తొలగించిన జాబ్‌కార్డులు ప్రస్తుతం ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లో కనిపించకపోవడంతో పలు కుటుంబాలు ఉపాధిహామీ పథకానికి దూరమయ్యే అవకాశం ఉండడంతో కొత్తజాబ్‌కార్డును అందిస్తున్నారు. గతంలో ఏర్పడ్డ టెక్నికల్ సమస్యను పరిష్కరించకుండానే సాఫ్ట్‌వేర్ మార్చి చేయడంతో తొలగిపోయిన జాబ్‌కార్డులోని కూలీలకు సంబంధించిన ఆధార్, బ్యాంక్ ఖాతాలను తిరిగి ఎన్ఐసీలో నమోదు చేయడం సాధ్యపడటం లేదు. దీంతో జిల్లాల్లోని వేలాదిమంది కూలీలకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన సాఫ్ట్‌వేర్ టెక్నికల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం కూలీలు నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**అప్‌డేట్ చేసినా అంతే**

కూలీలకు వేతనాల చెల్లింపు ప్రక్రియను రెండు విడతలుగా చేపడుతున్నారు. మొదటిబ్యాచ్ కింద గుర్తించిన గ్రామాల్లో పనిచేసిన కూలీలకు ప్రతీ బుధవారం లోపు, రెండో బ్యాచ్ గ్రామాల్లోని కూలీలకు ప్రతీ శనివారం లోపు పనులకు హాజరైన రోజులను పరిగనలోకి తీసుకొని వేతనాలు జమచేస్తున్నారు. ఈ ప్రక్రియ కొనసాగించే సందర్భంలో బ్యాంకు ఖాతా, ఆధార్‌లింకు సమస్యలున్న కూలీలను కంప్యూటర్ ఆపరేటర్లు గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం అందిస్తున్నారు. సదరు కూలీలకు చెందిన బ్యాంకు ఖాతా, ఆధార్‌ను అప్‌డేట్ చేయిస్తున్నప్పటికీ తిరిగి వచ్చే వారంలో అదే సమస్య ఉత్పన్నమై చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. ఈ తరహా సమస్యను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సాఫ్ట్‌వేర్ టెక్నీషియన్ల ద్వారా అప్‌డేషన్ చేస్తున్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించక సిబ్బంది సైతం తల పట్టుకుంటున్నారు.

# నేటి నుండి ప్రారంభంకానున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి**

పరీక్షలకై 926 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి. ఒక్క నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతిస్తామని అధికారులు తెలిపారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 926 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం ఫస్టియర్ స్టూడెంట్లకు, మధ్యాహ్నం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు ఎగ్జామ్స్ కొనసాగనున్నాయి. ఎగ్జామ్స్‌కు ఫస్టియర్ విద్యార్థులు 2,72,996 మంది, సెకండియర్ స్టూడెంట్లు 1,53,079 మంది అటెండ్ కానున్నారు. ఈ పరీక్షలకు నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని, కనీసం అరగంట ముందు పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు సూచించారు.

# ఆర్టీసీ అధికారికంగా కొత్త లోగోను సంస్థ రిలీజ్ చేయలేదు

**మొదటి పేజీ తరువాయి**

సంస్థ రిలీజ్ చేయడలేదని వెల్లడించారు. టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో అంటూ నెట్టింట ప్రచారం చేస్తున్న లోగో ఫేక్ అని కొట్టిపారేశారు. కాగా ఆ లోగోతో టీజీఎస్ఆర్టీసీ సంస్థకు ఎలాంటి సంబంధం లేదు అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తుంది. ఆ కొత్త లోగోను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ఫైనల్ చేయలేదని సజ్జనార్ ఎక్స్ ( ట్విట్టర్) ద్వారా తెలియజేశారు. అత్యుత్సాహంతో కొంత మంది అలా లోగోను డిజైన్ చేసి ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అదే నిజమైన లోగో అంటూ సోషల్ మీడియా వైరల్ అయ్యింది. టీజీఎస్ఆర్టీసీ ప్రకనటతో కొత్త లొగోను త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదు. టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారంచేస్తోన్న లోగో ఫేక్. ఆ లోగోతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదు.

# ముసుగు వేషాలకు.. వేలుతో "ఓటు" పోటు




**మొదటి పేజీ తరువాయి**

ఆయనకు ఇప్పటికీ ఆ పార్టీ క్యాడర్లో సానుకూల అభిప్రాయమే ఉంది. దీంతోపాటు ఇటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరిస్తే రాకేష్ రెడ్డి గట్టి పోటీనే ఇవ్వనున్నారు. మల్లన్నకు పోలయ్యే చాలా ఓట్లను రాకేష్ రెడ్డి చీల్చేసే అవకాశం లేకపోలేదు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నకు ఎంతో కొంత పోటీనిచ్చే క్యాండిడేట్ కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్. ఈయన తీన్మార్ మల్లన్న లాగే బీఆర్ఎస్ ప్రభుత్వంపై గట్టి పోరాటాలే చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూతురు కవిత అక్రమాస్తులకు సంబంధించిన వివరాలను బయటపెట్టి మంచి పేరు తెచ్చుకున్నారు. అంతేకాక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజా సమస్యలపై ప్రశ్నించడంలో వెనుకాడ లేదు. ఈ నేపథ్యంలోనే ఈయనకు యువత, పట్టభద్రుల్లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఈయన కూడా ఈసారి గట్టి పోటీనే ఇవ్వనున్నారు. ఈయన కూడా మల్లనకు పోలయ్యే ఓట్లలో మెజార్టీ ఓట్లను చీల్చుకుంటారని అభిప్రాయం ఉంది. పట్టబదులే ఎమ్మెల్సీ బరిలో ఉన్న మరొక కీలక అభ్యర్థి అశోక్. ఈయన అశోక్ అకాడమీ పేరుతో ఎంతోమంది నిరుద్యోగస్తులకు సుపరిచితుడు. 46 జీవో పై తనదైన శైలిలో కార్యక్రమాలు కూడా చేపట్టారు. దీంతో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల్లో ఈయన మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి వరంగల్,కరీంనగర్,ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అశోక్ సార్ గట్టిపోటినే ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా రాకేష్ రెడ్డి, బక్క జడ్సన్, అశోక్ ల రూపంలో తీన్మార్ మల్లన్నకు ప్రమాదం పొంచి ఉన్నట్లే అనిపిస్తుంది. అంతేకాక తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్లోని కొందరు కీలక నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. బయటకు చెప్పలేకున్నా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి మల్లన్న అభ్యర్థిత్వంపై గుస్సాగా ఉన్నారు. వీరితోపాటు మరికొందరు కాంగ్రెస్ ముఖ్య నేతలు తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వంపై అంతర్గతంగా అసంతృప్తిగానే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తీన్మార్ మల్లన్న గెలుపు అనేది అంత ఆషామాషి వ్యవహారం కాదని తేలిపోయింది.

**చదుకున్నోడికి తెల్వదా చాకిరీకి.. సేవకి తేడా..!**

రాజకీయ ప్రణాళికలు ఏమైనప్పటికి ఈ నెల 27న జరగబోవు ఎన్నిక ప్రత్యేకించి పట్టభద్రుల ఓటు పండుగ. ఒక్క మాటగా చెప్పాలంటే మేధావుల ఓటు పండుగ.. వివేక వేడుక. వివిధ స్థాయి ఎన్నికలకు ఈ ఎన్నికకు పత్యేకత కలదు. వివిధ ఎన్నికలలో 18 సం. రాల నుండి మొదలై పండు ముసలి వరకు ఓటు హక్కుతో అభిప్రాయం, అభిమానం అనే ఆలోచనతో నచ్చిన వారికి ఓటు వేయడం జరుగుతుంది. కానీ పట్టభద్రుల ఓటు వినియోగంలో కాస్త బేరేజు ఉండక మారదు. అభిప్రాయం ఉన్నా.. అలోచించి ఎన్నుకోవడమే దీని ప్రత్యేకత. అలాగే ఈ ఓటు ప్రాథమిక ఉద్దేశ్యం అని కూడా చెప్పవచ్చు. కాగా పట్టభద్రులు పరిస్థితులకు.. రాజకీయాలకు అతీతంగా.. ఆలోచితంగా.. ప్రజాస్వామికంగా ఓటు వేయడానికి సిద్ధమైయ్యారు. ఇక అందరూ కూడా ఫలితాలకు ఎదురు చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**మొదటి పేజీ తరువాయి**

అధికారులు గుర్తించారు. కిచెన్ లు అపరిశుభ్రంగా ఉండడం, పురుగుబట్టిన, పాడైపోయిన, కాలం చెల్లిన వస్తువులు, రెండు మూడ్రోజులు నిల్వ ఉంచిన చికెన్ ను వినియోగిస్తున్నట్టు గుర్తించారు. గత నెల 16 నుంచి ఇప్పటి వరకు 90 చోట్ల అధికారులు తనిఖీలు చేయగా, వాటిల్లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని 40 హోటళ్లపై కేసులు నమోదు చేశారు. తాజాగా మంగళవారం సోమాజిగూడలోని కృతుంగా రెస్టారెంట్, హెడ్ క్వార్టర్స్ రెస్ట్ ఓ బార్, కేఎఫ్ సీల్లో తనిఖీలు నిర్వహించారు. కృతుంగాలో నాణ్యత లేని 6 కిలోల పన్నీర్, కాలం చెల్లిన 6 కిలోల మేతి మలై పేస్ట్, టీడీఎస్ 4 పీపీఎం ఉన్న 156 వాటర్ బాటిల్స్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. హెడ్ క్వార్టర్స్ రెస్ట్ ఓ బార్ లో ఎలాంటి లేబుల్స్ లేని వస్తువులను, సింథటిక్ కలర్లను వాడుతున్నట్టు గుర్తించారు. కేఎఫ్ సీలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ డిస్ ప్లే చేయడం లేదని గుర్తించారు.

**నగరంలో ఎక్కడ చూసినా అంతే**

నగరంలోని చాలా హోటళ్లలో నాణ్యత లేని ఆహారమే వడ్డిస్తున్నారు. ఇటీవల మకావు కిచెన్ అండ్ బార్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించగా ఫుడ్ పై ఫంగస్, బొద్దింకలు ఉన్నట్టు గుర్తించారు. రూ.4,970 విలువైన స్నేహ చికెన్, బుల్ డాగ్ సాస్, మాలాస్ ఆరెంజ్ మార్మాలాడ్, టిపరోస్ ఫిష్ సాస్, మయోనైస్ తో పాటు ఫంగస్ సోకిన జీడిపప్పు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హిమాయత్ నగర్ లోని క్లోవ్ వెజిటేరియన్ ఫైన్ డైన్ ది ప్లాటినం హోటల్స్ లో చీజ్, ఖట్టా సిరప్, ఏటీసీ మసాలాలు, శాండ్‌విచ్ బ్రెడ్‌లు, బ్రౌన్ షుగర్ తదితర వస్తువుల గడువు ముగిసినట్టు గుర్తించారు. ఐస్ క్రీమ్ నిల్వ యూనిట్‌లో బొద్దింకలను గమనించారు. పాడైపోయిన క్యారెట్‌లు, వండిన వెజిటబుల్ బిర్యానీ ఫ్రిజ్‌లో నిల్వ ఉన్నట్లు, లేబుల్ లేని 35 కిలోల శనగ పప్పు గుర్తించారు. వాటి నాణ్యతను పరిశీలించేందుకు శాంపిల్స్ సేకరించారు. అదే విధంగా క్రీమ్ స్టోన్ లోనూ స్ట్రాబెర్రీ పేస్ట్ గడువు ముగిసిన స్టాక్ ఉన్నట్టు గుర్తించారు. గోకుల్ చాట్, పిస్తా హౌస్ లలోనూ ఫుడ్ తయారీ విషయంలో మేనేజ్‌మెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు గుర్తించారు.

**కేసులు నమోదు చేస్తున్నం**

స్టేట్ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్‌తో కలిసి హైదరాబాద్ లో తనిఖీలు నిర్వహిస్తున్నం. కల్తీ ఆహారం సప్లయ్ చేస్తున్న వారిపై కేసులు పెడుతున్నం. రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు జరిమానా కూడా విధిస్తున్నం. లీగల్‌గా వెళ్లేందుకు అడిషనల్ కలెక్టర్లకు ఫైల్ పంపుతాం. అన్ సేఫ్ ఫుడ్ అని తేలితే కోర్టు ద్వారా 3 నెలల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఫుడ్ క్వాలిటీపై తెలంగాణ వ్యాప్తంగా అయితే diripmtg@gmail.com లేదా fssmutg@gmail.comకి మెయిల్ ద్వారా గానీ 91001 05795 నంబర్ కి కాల్ చేసి గానీ ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ట్విట్టర్ (ఎక్స్) ద్వారా అయితే cfs_telanganaకు కంప్లయింట్ చేయవచ్చు. అదే జీహెచ్ఎంసీ పరిధిలో అయితే 040-21111111 నంబర్ కు లేదా foodsafetywing.ghmc@gmail.com కు మెయిల్ ద్వారా, ట్విట్టర్ అయితే ఏ afcghmcకి ఫిర్యాదు చేయవచ్చు.

# బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం త్వరలో కొత్త టెక్నాలజీ

**మొదటి పేజీ తరువాయి**

చేపడుతున్నారు. ఈ కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తే ఫేక్ సర్టిఫికెట్ల జారీకి కూడా చెక్ పడే చాన్స్ ఉంది. అయితే లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అధికారులు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చే పని స్పీడప్ చేయనున్నారు.

**ఎన్నిసార్లు సాఫ్ట్ వేర్ మార్చినా**

ఇప్పటికే పలుమార్లు బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీ సాఫ్ట్ వేర్ లో మార్పులు చేశారు. అయిన కూడా ఫేక్ సర్టిఫికెట్ల జారీ ఆగడంలేదు. గతంలో 36 వేల ఫేక్ సర్టిఫికెట్లు జారీ అయినట్లు గుర్తించిన ఉన్నతాధికారులు సాఫ్ట్ వేర్ లో మార్పులు చేర్పులు చేశారు. ఇకపై ఎలాంటి ఇబ్బందులు రావని, అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించాకే అప్రూవల్ ఇవ్వాల్సి ఉంటుందని అప్పట్లో చెప్పారు. దీంతో ఫేక్ సర్టిఫికెట్లకు చెక్ పెట్టవచ్చని కొత్త సాఫ్ట్ వేర్ ని అందుబాటులోకి తెచ్చారు. అయినా కూడా ఫేక్ సర్టిఫికెట్ల జారీ మాత్రం ఆగడంలేదు. ఇటీవల ఫలక్ నుమా సర్కిల్ లో నాన్ అవెలబిలిటీ కింద 60 సర్టిఫికెట్లు జారీ అయినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. అవన్నీ ఒక్క మీసేవ సెంటర్ నుంచే అప్లై చేశారు. దీనిపై సీరియస్ అయిన కమిషనర్ సంబంధించి మీ సేవ సెంటర్ ఓనర్ తో పాటు ఓ బల్దియా అధికారితో పాటు అప్లై చేసిన వారితో కలిసి మొత్తం 42 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అయినా కూడా ఫేక్ సర్టిఫికెట్లు జారీ అవుతూనే ఉన్నాయి. దీంతో తాజాగా బల్దియా మరో కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది.

**విజిలెన్స్ ఫోకస్**

బల్దియా ఇచ్చే బర్త్, డెత్ సర్టిఫికెట్లపై విజిలెన్స్ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. ఇందుకు సమగ్ర విచారణకు కమిషనర్ సైతం ఆదేశించారు. గతంలో కూడా బర్త్, డెత్ ఫేక్ సర్టిఫికెట్ల తీరుపై విజిలెన్స్ ఇన్ వాల్వ్ అయింది. మళ్లీ ఇటీవల జారీ అయిన సర్టిఫికెట్ల అక్రమాలపైనా విజిలెన్స్ విచారణ చేసి నివేదికను బల్దియా కమిషనర్ కు అందజేసినట్లు తెలిసింది. ప్రధానంగా ఫేక్ సర్టిఫికెట్లు ఫలక్ నుమా సర్కిల్ లో మాత్రమే జరిగాయా.. లేక చార్మినార్ జోన్ అంతటా జరిగిందా.. అనే కోణంలో విచారణ జరిపినట్లు సమాచారం. అసలు, ఈ సమస్య ఎక్కడ ఏర్పడిందో, దానికి ఎలా చెక్ పెట్టాలో తెలుసుకునేందుకు విజిలెన్స్ విచారణ ఎంతో ఉపయోగపడనుంది. మొత్తంగా ఫేక్ బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీని ఈసారి బల్దియా సీరియస్ గానే తీసుకుంది.

# కాకతీయ యూనివర్సిటీలో "మళ్ళీ" లొల్లి

**మెస్ మూసివేయొద్దని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన**

**పరిపాలన భవనంను ముట్టడించిన విద్యార్థులు**

**రిజిస్టర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన పిడిఎస్యు నాయకులు**

హన్మకొండ, కెయూ మే 23 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయంలో మెస్సులను మూసి వేస్తామని హాస్టల్ డైరెక్టర్ సర్క్యులర్ జారీ చేయడాన్ని నిరసిస్తూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ఆందోళన చేస్తూ రిజిస్టర్ దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పిడిఎస్యు కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రూప్స్, డీఎస్సీ, వివిధ రకాల కాంపిటీటివ్ మొదలగు పరీక్షలు ఉన్నాయని ఈ సమయంలో మెస్ ను మసివేయడం తగదని మెస్ ను ముసి వేస్తామన్నా సర్కులర్ ని వేంటనే వెనక్కి తీసుకోవాలని ఆందోళన చేస్తున్న క్రమంలో దిగివచ్చిన హాస్టల్ల డైరెక్టర్ సమ్మయ్య సార్ హాస్టల్స్ ని ముసివేయమని యాదవిధంగా మెస్ లను



నడిపిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, రాజు, శ్రవణ్, అర్జున్, గణేష్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు రవాణా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్

**మొదటి పేజీ తరువాయి**

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భూసేకరణ చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈమేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి.

**పాతికేళ్ళ తర్వాత కొలిక్కి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ నుంచి మంథని, భూపాలపల్లి, ములుగు మీదుగా మణుగూరు వరకు లైన్ నిర్మాణం కోసం పాతికేళ్ల క్రితం 1999లోనే అడుగు పడింది. ప్రస్తుతం భూసేకరణ కోసం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో వారం రోజుల్లో రైల్వే ఇంజినీరింగ్ విభాగం సర్వే చేపట్టి సాధ్యాసాధ్యాలను రైల్వేశాఖకు నివేదిస్తుంది. అనంతరం భూసేకరణ సర్వే చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తారు. 2023 అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ పార్టీ ఈ రైల్వే లైన్ ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఈ లైన్ విషయంపై కేంద్రం దృష్టికి తీసుకుపోయి ఒప్పించారు. ఈ నేపథ్యంలోనే రైల్వే శాఖ పెద్దపల్లి, మణుగూరు రైల్వే లైన్ నిర్మాణానికి భూసేకరణ చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**అంచనా వ్యయం రూ.2,911 కోట్లు**

మణుగూరు-రామగుండం ప్రాజెక్టు ప్రాథమిక పనులకు కేంద్రం 2013-14 బడ్జెట్లో రూ.10 కోట్లు కేటాయించింది. అయితే అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం, ఆనిధులు భరించేందుకు ఆసక్తి చూపకపోవడంతో ముందడుగు పడలేదు. సరకు రవాణాకు మంచి మార్గం కావడం, ఆర్థికంగా లాభసాటిగా ఉంటుందన్న అంచనాతో ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని భరించేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ నిర్ణయానికి ప్రధాని కార్యాలయం గత ఏడాది ఆమోదం తెలిపింది. 2013-14లో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,112 కోట్లు కాగా ఇప్పుడు రూ. 2,911 కోట్లకు పెరిగింది.

**తగ్గనున్న బొగ్గు రవాణా వ్యయం**

రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న 26 భూగర్భ, 20ఉపరితల గనుల ద్వారా ఏటా 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతోంది. సింగరేణి ఏటా రూ. వందల కోట్లను కేవలం బొగ్గు రవాణాకే వెచ్చిస్తోంది. ప్రస్తుతం బల్లార్షా నుంచి ఖమ్మం ప్రాంతానికి హనుమకొండ జిల్లా కాజీపేట మీదుగా 349 కి.మీ. రైల్వే మార్గం ఉంది. రామగుండం- మణుగూరు లైను నిర్మిస్తే దాదాపు 142 కి.మీ. దూరం తగ్గడమే కాకుండా బొగ్గు రవాణా వ్యయం తగ్గుతుంది. ఈ రైలు మార్గంతో కాళేశ్వరం, రామప్ప, మేడారం, కోటగుళ్లు, మంథని వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు లక్నవరం చెరువు, బొగత జలపాతం వంటి జలపర్యాటక ప్రదేశాలు అనుసంధానమవుతాయి. ఈ రైల్వే లైన్‌తో ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలను సందర్శించడం సులువవుతుంది. ప్రస్తుతం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన ప్రయాణికులు భద్రాద్రి కొత్తగూడెం పోవాలంటే కాజీపేట మీదుగా తిరిగిపోవాల్సివస్తోంది. కొత్త రైల్వే లైన్ పూర్తయితే పెద్దపల్లి నుంచి నేరుగా ములుగు, భూపాలపల్లి మీదుగా కొత్తగూడెం వెళ్లొచ్చు. ఈ క్రమంలో వందల కిలోమీటర్ల దూరం తగ్గిపోనుంది. దీంతోపాటు ఈ జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కానుంది. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం ఆయా జిల్లాల కలెక్టర్లు తొందరలోనే భూసేకరణ పనులు మొదలు పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఆఫీసర్లకు తలనొప్పిగా గవర్నమెంట్ స్కూల్ యూనిఫామ్స్

**మొదటి పేజీ తరువాయి**

యూనిఫామ్స్‌కు గిరిజన సంక్షేమశాఖ రూ.100 ఇస్తోంది. దీంతో ఒకే పనికి ఇచ్చే డబ్బుల విషయంలో ఇంత తేడానా అని మహిళా సంఘాల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఐకేపీ స్టాఫ్ బాధ్యత**

మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా లోకల్ బాడీ, కేజీబీవీ, ఎయిడెడ్ తదితర స్కూళ్ల విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టించే బాధ్యతను జిల్లా స్థాయిలో ఐకేపీ స్టాఫ్‌కు కలెక్టర్లు అప్పగించారు. ఈ సంఘాలకు ఫస్ట్ టైం బాధ్యత అప్పగించడంతో మండలాల్లో ఎవరెవరి వద్ద మెషీన్లు ఉన్నాయి? ఎవరు కుడతారు, వంటి వివరాలు సేకరించి, వారితో మాట్లాడి కుట్టించే పని ఐకేపీ స్టాఫ్ చూస్తున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అన్ని పాఠశాలల్లో కలిపి 10,12,575 మంది బాయ్స్, 11, 06,864 మంది గర్ల్స్ ఉన్నారు. వీరికి రెండు జతల చొప్పున 42,38,878 డ్రెస్‌లు కుట్టాల్సి ఉంటుంది. ఇందుకు కుట్టు కూలీ కింద జతకు రూ.50 చొప్పున రూ.21,19,43,900 మహిళా సంఘాలకు ఇవ్వనున్నారు.

**కూలీపై మహిళా సంఘాల అసంతృప్తి**

యూనిఫామ్స్ కుట్టు కూలీ విషయంలో మహిళా సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వారికి నచ్చజెప్పేందుకు ఐకేపీ స్టాఫ్ ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవానికి జూన్ 1వ తేదీలోపే యూనిఫామ్స్‌ను స్కూళ్లకు చేరవేయాలి. కానీ డ్రెస్‌లు కుట్టే ప్రక్రియ ఇప్పటికీ మొదలు కాలేదు. గతంలో క్లాత్‌ను హెచ్ఎంలకు పంపిస్తే వారు స్థానిక టైలర్లతో కుట్టించేవారు. ప్రభుత్వం ఇచ్చే రూ.50తో పాటు పేరెంట్స్ కమిటీల ద్వారా మిగిలిన డబ్బును జమ చేసేవారు. ప్రస్తుతం యూనిఫామ్స్ కుట్టించే బాధ్యతను ఐకేపీ స్టాఫ్‌కు అప్పగించడంతో వారికి ఇబ్బందిగా మారింది. బయట ఒక్క జత యూనిఫామ్ కుట్టినందుకు పెద్దలకు రూ.400, చిన్న పిల్లలకు రూ.250 తీసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే ధరకు కుట్టేందుకు మహిళా సంఘాలు ముందుకు రావడం లేదు.

**రేటు సరిపోదు**

ప్రభుత్వం ఇచ్చే రూ.50 రేటు సరిపోదు. ఐటీడీఏ జతకు రూ.100లు ఇస్తోంది. బల్క్‌గా కుట్టడం వల్ల ఐటీడీఏవే కాకుండా ఇతర స్కూళ్ల క్లాత్ కూడా గతంలో ఇచ్చే వారు. మేము రూ.50 రేటు పడదని ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. శ్రమ తప్ప పైసా మిగలదు. అంతా నష్టమే.

# యాదాద్రిలో నిత్య కల్యాణోత్సవం సేవలు తిరిగి ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

నిత్య కళ్యాణోత్సవం సేవలను నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సేవలు నేటి నుంచి (మే 23) పునః ప్రారంభమయ్యాయి. బుధవారం నృసింహుడి జయంతి ఉత్సవాలు ముగియటంతో ఆ సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా నిన్న (బుధవారం) అత్యంత విశేషమైన కలశాభిషేకాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. నిత్య కళ్యాణోత్సవంతో పాటు శ్రీసుదర్శన నారసింహ హోమం కూడా ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని ఆయన కోరారు. తెలంగాణలో ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రాలలో యాదాద్రి నరసింహస్వామి ఆలయం ఒకటి. ఇక, ఈ ఆలయంలో నరసింహస్వామి జయంతోత్సవాలు ముగిసిన సందర్భంగా నిన్న (మే 22) శ్రీలక్ష్మీనరసింహస్వామికి కలశాలలోని పుణ్య జలం పంచామృతంతో వేపదపండితులు అభిషేక మహాపర్వాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దంపతులు, ఆలయ ఈవో భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం స్వామివారికి మహా పూర్ణాహుతి జరపగా, రాత్రి జయంతి వేడుకగా నృసింహావిర్భావ ఘట్టాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ మహత్తర కార్యక్రమాలతో స్వామివారి జయంత్యుత్సవాలు ముగిశాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పేరుతో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్

***డబ్బులు కావాలంటూ ఫేక్ మెసేజ్***

***మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దని స్పందించిన కలెక్టర్***

వరంగల్, మే 23 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా కేంద్రంగా సామాన్యులతోపాటు సంపన్న వర్గాల ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఫేక్ అకౌంట్లు సృష్టించి ఆర్థికంగా దోచుకుంటున్నారు. ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్లు వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య పేరుతో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు కావాలంటూ ఫేక్ మెసేజ్ పెట్టారు. దీంతో స్పందించిన కలెక్టర్ మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దని తెలిపారు. 94776414080 శ్రీలంక నంబరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ పే చేసి స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తన పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దన్నారు. ఇలాంటి మెసేజ్‌లు వస్తే ఆ అకౌంట్‌ను బ్లాక్ చేయాలని తెలిపారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



**తీన్మార్**
తెలుగు దినపత్రిక

# ఓటర్లను భయపెడుతున్న పార్టీలు

తాయిలాల ప్రచారం పోయింది... ఉచితాల వర్షం ఆగింది. మద్యం పంచినా... డబ్బులు ఇచ్చినా.. ఓట్ల పడతాయో లేదో అన్న ఆందోళన. ఇక ఇప్పుడు ఎన్నికల్లో గెలవాలంటే... ఓటర్లను భయపెట్టడం అనేది ఓ విన్నింగ్ ఫార్ములాగా మారింది. ఓటర్ల భావోద్వేగాలు రెచ్చగొట్టడం... భయపెట్టడమే పోల్ మేనేజ్మెంట్ లో ఎక్కువ వర్క్ అవుట్ అయ్యే థియరీగా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఇదే ధోరణిలో జాతీయ పార్టీల నుండి.. ప్రాంతీయ పార్టీల వరకు ఇదే అంశాన్ని తమ ఎన్నికల వ్యూహంగా అమలు చేస్తున్నాయి. తమ పార్టీ మ్యానిఫెస్టో చెప్పో... ఉచిత పథకాల పేరు చెప్పో... తమ పార్టీ ఘన చరిత్ర లేదా తమ హయాంలో సాగించిన పాలన అంశాలను చెప్పడం అనేది ఇప్పుడు పాత ట్రెండ్. ఆ పార్టీకి ఓటేస్తే జరిగే పరిణామాలను 70 ఓఓ స్క్రీన్లో డాల్బీ సౌండ్ ఎఫెక్ట్ లో చూపించి... భయపెట్టే థ్రిల్లర్ మూవీగా ఓటర్ ముందు నాయకులను తమ ప్రసంగాలను ప్రజెంట్ చేస్తున్నారు. దీంతో ఓటర్ తాము చూపించే థ్రిల్లర్ సినిమాకు తన ఫ్యూచర్ ముందే కళ్ల ముందు కనపడి ప్రత్యర్థి పార్టీ కి ఓట్లు వేయకుండా ఉంటారన్నది కొత్త పొలిటికల్ థియరీగా మారింది. ఇదే ప్రధానంగా జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు తమ ఎన్నికల ప్రచారం సాగిస్తున్నాయి. .ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లోను ప్రధాన పార్టీలుగా ఉన్న టీడీపీ, వైఎస్ఆర్సీపీ, జనసేన సైతం ఇదే భయం అనే మంత్రం జపించాయి. తొలుత తాము అమలు చేసిన ప్రభుత్వ పథకాలు కాపాడతాయని భావించిన వైకాపా.. ఆ తర్వాత తమ ప్రభుత్వం లేకపోతే ప్రస్తుతం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలు ఆగుతాయని ఓటర్లను భయపెట్టే ప్రయత్నం చేసింది. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు 40 వేల కోట్లు ఖర్చు చేస్తోంది.. టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే.. లక్షా 40 వేల కోట్లు ఖర్చవుతుంది. ఇంత మొత్తం నిధులు టీడీపీ సమీకరించలేని పరిస్థితి ఉంటుంది.. కాబట్టి టీడీపీకి ఓటు వేస్తే ఆ హామీలు అమలు చేయని పరిస్థితి ఉంటుందని చెప్పడంతో పాటు టీడీపీ అధికారంలోకి వస్తే ఇప్పుడు అమల్లో ఉన్న పథకాలు రద్దు అవుతాయని వైకాపా శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశాయి. వీరికి దీటుగా టీడీపీ సైతం ఇదే మంత్రాన్ని ప్రయోగించింది. జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను వైకాపా ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆ యాక్టు ప్రకారం మీ భూములు, పంట పొలాలు , స్వంత ఇళ్లు గుంజుకోవడం ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. జన సేన సైతం ల్యాండ్ యాక్ట్ పైన ఇదే రీతిలో జగన్ కు వ్యతిరేకంగా ప్రచారం చెపట్టింది. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే పెద్ద ఎత్తున రాష్ట్రంలో హింస జరుగుతుందని భయపెట్టే ప్రయత్నం జనసేన చేసింది. బీజేపీతో జట్టు కట్టిన టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలిగిపోతాయని, క్రైస్తవులకు ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని వైకాపా శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేపట్టాయి.తెలంగాణలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోను ప్రధాన పార్టీలయిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సైతం ఇదే తంత్రాన్ని నమ్ముకున్నాయి. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే, బీజేపీకి ఓటు వేసినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రచారంలో పేర్కొనడం గమనార్హం. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పోతాయని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మళ్లీ కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరికీ లాభం ఉండదని కాంగ్రెస్ ఓటర్లను భయపెట్టే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ కు ఓటేస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చదని, ఇప్పటికే రైతు రుణ మాఫీ జరగదని, రైతులను సాగు నీరు ఇవ్వదని, 24 గంటల విద్యుత్ ఇవ్వదని నెగిటీవ్ ప్రచారానికి గులాబీ పార్టీ దిగింది. ఇక కమలం పార్టీ సైతం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని, ఆ పార్టీకి ఓటు వేయవద్దని ప్రచారం చేస్తూనే.... బీజేపీ కేంద్ర నాయకుల ప్రచారాన్నే ఇక్కడ చెప్పే ప్రయత్నాన్ని రాష్ట్ర కమలనాధులు చేశారు.ప్రాంతీయ పార్టీల తీరు ఇలా ఉంటే... జాతీయ పార్టీలయిన బీజేపీ, కాంగ్రెస్ లు వారికి పెద్దన్నలా బ్లాక్ మెయిల్ మంత్రను అమలు చేశాయి. బీజేపీ ఇందులో ముందుండనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ కు అధికారం ఇస్తే అయోధ్యలో నిర్మించిన రామాలయాన్ని తిరిగి కూలగొడతారని తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు ఖర్గే సహా, అగ్ర నేత రాహుల్ గాంధీ సైతం రామ మందిరాన్ని పూర్తి చేస్తామని ప్రకటించాల్సి వచ్చింది. అంతే కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 370 ఆర్టికల్ ను రద్ద చేసి తిరిగి కాశ్మీర్ పై నియంత్రణ కోల్పోయేలా చేస్తుందని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అంతే కాకుండా రాహుల్ గాంధీని పొగుడుతూ పాకిస్థాన్ కు చెందిన ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలను పదే పదే ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ శత్రు దేశానికి మిత్రుడైన పార్టీగా అభివర్ణించే ప్రయత్నం కమలనేతలు చేస్తునే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉగ్రవాదులు చెలరేగిపోతారని, ఎప్పుడు ఎక్కడ బాంబులు పేలతాయో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని భయపెట్టే రీతిలో బీజేపీ పార్టీ ఎన్నికల ప్రచారం సాగుతోంది. అంతే కాకుండా ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. దేశంలోని మెజార్టీ వర్గానికి ప్రమాదం కొని తెచ్చే పార్టీ హస్తం పార్టీ అని కమలం పార్టీ అగ్రనేతలు నరేంద్ర మోదీ, అమిత్ షా, నడ్డా, యోగి, రాజనాథ్ సింగ్ వంటి నేతలు ప్రచారం చేయడం గమనార్హం.బీజేపీకి చేస్తోన్న ప్రచారానికి ఏం తక్కువ కాకుండా కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్, ప్రియంక సహా ఇతర నేతలంతా బీజేపీ దేశానికి ప్రమాదకరమైన పార్టీగా అభివర్ణిస్తూ ఇదే ఫార్ములాను ఫాలో అవడం విశేషం. బీజేపీ 400 సీట్ల మెజార్టీతో అధికారంలోకి వస్తే అన్ని రాజకీయ పార్టీల నేతలు అక్రమ కేసులతో జైళ్లో ఉంటారని, అన్ని పార్టీలు కనుమరుగవడం ఖాయమని.. ఇది ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదమని హస్తం నేతలు ప్రచారం చేస్తున్నారు. అంతే కాకుండా రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి వేస్తారని, రాజ్యాంగం నుండి సెక్యులర్ అనే పదాన్ని తొలగించి దేశాన్ని మత దేశంగా మార్చుతారని కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ మ్యానిఫెస్టోనో, తమ పథకాలనో..తమ పార్టీ హయాంలో జరిగిన పాలన తీరునో చూసి ఓటు వేయాలని కోరే రోజులు పోయాయి. ప్రత్యర్థి పార్టీకి ఓటు వేస్తే జరిగే విష పరిణామాలు ఇవే అని చెప్పి భయపెట్టి ఓట్లు గుంజుకునే ఎన్నికల స్ట్రాటజీని ఇప్పుడున్న పొలిటికల్ పార్టీలు ఫాలో అవడం విశేషంగా చెప్పుకోవాలి . అయితే రానున్న రోజుల్లో ఈ ఎన్నికల ప్రచారం తీరు ఎలాంటి రూపుదాల్చుతుందో అని ప్రజాస్వామిక వాదులు కూడా ఓటర్ లాగే భయపడటం మరో విశేషం. అయితే ఈ బ్లాక్ మెయిల్ ఎలక్షన్ స్ట్రాటజీని బాగా వంటబట్టించకున్న పార్టీ ఏదో తెలియాలంటే జూన్ 4వ తేదీ న వెలువడే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

# తూడి వెంకటమ్మ సాయిరెడ్డి ల జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 23(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, మద్దిగట్ల గ్రామంలో, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు తుడి శ్రీనివాసరెడ్డి మండల సమన్వయకర్త తల్లిదండ్రులు తుడి వెంకటమ్మ, తుడి సాయి రెడ్డి ల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను నేడు లాంఛనంగా ఎమ్మెల్యే ప్రారంబించారు. క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నందుకు చాలా గర్వపడుతున్నామని నిర్వాహకులు ఎమ్మెల్యే మేఘరెడ్డి సోదరుడు తుడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, క్రీడలలో గెలుపు ఓటములు సాహజమేనని, గెలిచినవారు ఓడిన వారు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి మెలగాలని తుడి మేఘరెడ్డి అన్నారు. ముఖ్యంగా యువకులు చెడు



మార్గాలకు ఆకర్షించడం ఈనెల 21వ తేదీన డ్రా తీయడం జరుగుతుందని, క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ విజేతకు షీల్డ్ తో పాటు 50 వేల నగదు. రెండవ విజేతకు షీల్డ్ పాటు 30 వేల నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని పీకే టోర్నమెంట్ కు వచ్చే క్రీడాకారులందరికి ఉచితంగా భోజనం సమకూర్చినట్లు స్పాన్సర్ తూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటగా దేవరకద్ర-చిన్నగుంటపల్లి పోటీలో ట్రాస్ వేసి పోటీలను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రఘు ప్రసాద్ ఎంపీపీ పెద్దమందడి, సాయి చరణ్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ ఘనపూర్, శ్రీనివాస్ రెడ్డి సుధా నర్సింగ్ హెూమ్ ఎండి, ఆర్.జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెల్టూరు, రమేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి, కొమ్ము వెంకటస్వామి మాజీ జడ్పిటిసి, దామోదర్ ఎంపిటిసి గట్ల ఖానాపూర్, సర్పంచులు, తిరుపతి రెడ్డి, రాధాకృష్ణ, చెన్నకేశవులు, నాగన్న యాదవ్, చాపల సత్య రెడ్డి ఎంపిటిసి మద్దిగట్ల, రామచంద్రయ్య గౌడ్ ఎక్స్ ఎంపిటిసి, నారాయణ మాజీ సర్పంచ్, రామకృష్ణారెడ్డి మోజర్ల, టైలర్ రవి మాజి హై స్కూల్ చైర్మన్, వెంకటేశ్వర్ రెడ్డి అమ్మపల్లి, వెంకటన్న వీరయిపల్లి, వెంకటయ్య మణిగిల్ల , శ్రీనివాస్ యాదవ్ చిన్న మందడి, వివేక్, డీలర్ శ్రీను, రాములు, శివ, తదితరులు పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేయుత



**– ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

పెబ్బేరు, మే 23(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామానికి చెందిన కావలి గట్టన్న(80) బుదవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబానికి 5వేల రూపాయలు పంపించగా మృతుడి కుటుంబానికి సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు చిన్నోడు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమన్న, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకోటి, కావలి పెంటయ్య, పిట్ట నాగేంద్రం, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, గొల్ల విష్ణు, రాంపోగు ఆంజనేయులు, కావలి భగవంతు, కావలి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలు, మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



వనపర్తి ప్రతినిధి, మే 23(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామంలో భార్యభర్తల మధ్య కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై అంజి (36) అనే యువకుడు ఆత్మహత్య పాల్పడిన సంఘటన గురువారం వెలుగు చూసింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. జగత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంట్ల అంజి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. 2010 లో రాయిగడ్డ కు చెందిన సుజాత అనే మహిళతో వివాహం కాగా, వారికి ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల నుంచి భార్యభర్తల మధ్య గొడవల కారణంగా కాపురానికి దూరంగా ఉంటున్నారు. తాగుడుకు బానిసైన అంజి బుధవారం గ్రామ సమీపంలోని సుదర్శన్ రెడ్డి వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. మృతుని తల్లి ఎంట్ల నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

# హిస్టారికల్ కట్టడం పాలిటెక్నిక్ ను అన్ని విధాలుగా బాగు చేసుకుందాం

**– మార్నింగ్ వాక్ లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 23(తీన్మార్ న్యూస్): గురువారం ఆయన పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ వాసులను కలిసి మాట్లాడారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పురాతన బావికి జాలి ఏర్పాటు, ఉదయపు నడక కోసం వాకింగ్ ట్రాక్, రాత్రి సమయంలో కళాశాల ఆవరణలో పూర్తిగా చీకటి ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పట్టణ వాసులు పేర్కొనడంతో స్పందించిన ఎమ్మెల్యే హైమాస్ట్ లైట్లు సైతం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. కళాశాల పటిష్టత నిర్మాణాల కోసం మంజూరైన నిధులను వెనక్కి వెళ్ళకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిలుపుదల చేశామని ఆ నిధులతో కళాశాలను పూర్తిస్థాయిలో పటిష్టపరచుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో ఎంఎల్ఏ పట్టణ వాసులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు సరదాగా క్రికెట్ మ్యాచ్, ఫుట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆటలు ఆడారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు చీరల సత్యం సాగర్, బ్రహ్మం చారి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బొంబాయి మన్నెంకొండ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలిన మరో గీత కార్మికుడు



**– దిక్కు తోచని స్థితిలో కుటుంబం**

రామన్నపేట, మే 23(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బోయపల్లి మల్లయ్య గౌడ్ గురువారం ఉదయం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి క్రిందపడి అక్కడికక్కడె మృతి చెందారు. వారికి గీత పనివారల సంఘం రామన్నపేట మండల కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేసారు. ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి అతని కుటుంబానికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేయాలని కోరారు. సంతాపం తెలియచేసిన వారిలో బాలగోని మల్లయ్య, వీరమళ్ళ ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

రాజాపేట టౌన్, మే 23(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో, వనం వెంకట నర్సు, గొల్లపల్లి సత్తయ్య మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే గురువారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను కల్పించిన గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ పద్మ పరామర్శించారు. అనంతరం వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్ దార్ల నరేష్, పుల్లంగారి వంశీ, తదితరులు పాల్గొన్నారు.






# పురుగుల మందు తాగి యువకుడు మృతి

దంతాలపల్లి: మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన కట్ల వంశీ (19) అనే యువకుడు కూలీనాలీ చేస్తూ జీవనం కొనసాగించేవాడు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈనెల 21న సాయంత్రం గడ్డి మందును తీసుక వచ్చి తాగుతుండగా తల్లి చూసి తొర్రూర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

# తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటేయాలని కోరుతూ పట్టపద్రులైన ఓటర్లను కోరారు. రాజాపేట లో ప్రత్యేక కరపత్రాన్ని ఓటర్లకు తీన్మార్ మల్లన్న టీం బృందం, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందజేసి ఓటు వేయాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేయాలని గౌతయ లక్ష్మణ్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికలకు ముందే తన ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వం ఏమిటో ప్రజలకు అర్థమైందన్నారు. నిస్వార్థ సేవ కోసం తీన్మార్ మల్లన్న వస్తున్నట్లు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ తెలిపారు. తీన్మార్ మల్లన్నకు రాజపేట మండలంలో అత్యధిక ఓట్లు వేయాలని గెలుపులో భాగస్వామ్యం కావాలని గౌటె లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జెల్ల బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, మేడిశెట్టి సురేష్, నర్సటి కనకయ్య, రంగా నరేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



**– తెలిపిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి**

చిట్యాల, మే 23(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పీఏసిఎస్ చైర్మన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి గురువారం మంత్రుల నివాసంలోని ఆయన ఇంటికి వెళ్లి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమావేశం





రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలలపై రివ్యూ మీటింగ్ ఎంపీడీఓ నాగవేణి అధ్యక్షతన గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మీ పాఠశాలకు కేటాయించిన కాంపౌండ్ వారీగా పనులను పూర్తి చేయవలనన్నారు. చైర్మన్ లకు, హెచ్ఎం లకు ఇట్టి విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంఎన్ఓ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మన ఊరు మన బడి ఏఈ సహదేవ్, ఎపిఎం నరసింహ, హెచ్ఎం బూరుగు మహేందర్ రెడ్డి, స్కూల్ చైర్మన్సు ఎంఐఎస్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పి లు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు జెండాగే



**– ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

రాజపేట, మే 23(తీన్మార్ న్యూస్): మండలంలోని రేణికుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కె హనుమంత్ జండాగే సందర్శించారు ఈ సందర్భంగా కొనుగోలు రిజిస్టర్లు పరిశీలించి రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు వేగవం తంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సివిల్ సప్లై డిఎం గోపికృష్ణ, డి.ఎస్.ఓ శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ దామోదర్ యాదవ్, బ్యాంక్ సీఈఓ సిల్వర్ శేఖర్, ఆర్ఐ సలీం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరు నుంచి గ్రూప్-1 హాల్‌టిక్కెట్లు

రాష్ట్రంలో పలు ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం జూన్ 9న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడానికి టీఎస్‌పీఎస్సీ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కావడం కోసం అవసరమైన హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ ప్రక్రియ ఈ నెలాఖరు నుంచి ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

గ్రూప్-1 కోసం రాష్ట్ర వ్యాప్తంగా 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే. హాల్‌టికెట్లను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నామని అధికారులు పేర్కొన్నారు. త్వరలోనే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ అయ్యే తేదీని కూడా ప్రకటిస్తామని అన్నారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌లో మొత్తం 563 పోస్టులు ఉన్నాయన్నారు. జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షలను వాయిదే వేయడం లేదని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా గురువారం రాజాపేట లో ఆలేరు మాజీ శాసనస భ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉద్యోగస్తులను, యువకులను కలసి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గురువారం అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపితే ప్రభుత్వం మెడలు వంచి నిలదీసే దమ్మున్న వ్యక్తి రాకేష్ రెడ్డి అని చెప్పారు. విజ్ఞులు విద్యావంతులు అందరూ ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపాగని బాలమణి యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుల గొల్లపల్లి రామ్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, చింతలపూరి వెంకటరామిరెడ్డి, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, నవీన్ రెడ్డబోయిన రాజు, భగత్ సింగ్, చెరుకు కనకయ్య, బూర్గు నర్సిరెడ్డి, సామల రమేష్, మేక వెంకటేశ్వర రెడ్డి, రేగు సిద్ధులు, గజ్జల రాజు, ములుగు సోమలింగం, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, ఎర్ర గోకుల రాజు, కర్రె కనకయ్య, రాగిర్ కుమార్ గౌడ్, కొన్యాల మల్లారెడ్డి, ఎసిరెడ్డి తిరుపతిరెడ్డి, రేకులపల్లి ప్రశాంత్, తదితరులున్నారు.

## రాజపేటలో బిజెపి ఆలేరు ఇన్చార్జి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం





రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలం లోని ఎమ్మెల్సి ఎన్నికల గ్రామాల ఇన్చార్జిలతో సమావేశాన్ని రాజపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పాదురి కరుణ, బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశంలు పాల్గొని బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని వివిధ గ్రామాల ఇంచార్జ్ లకు దిశ నిర్దేశనం చేశారు. ఆ తరువాత రాజపేటలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లని బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జి కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, మాయకోటి రాజు, బింగి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్ పోచంగళ్ళ అశోక్, బూరుగు శేఖర్ రెడ్డి, రాజాం నగేష్, రంగ నరేష్, సాధబోయిన శంకర్, బోనాల కర్ణాకర్, కొల శ్రీను, విద్యాసాగర్, కాకళ్ల నవీన్, రంగ నరేష్, పాండు, కొల్లూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పట్టాబద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– ఆర్టీఐ రక్షక్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మ నీల**



రామన్నపేట, మే 23(తీన్మార్ న్యూస్): పట్టబద్రుల ఎన్నికల నేపథ్యంలో పట్టబద్రులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టిఐ రక్షక్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మ నీల పట్టాభద్రులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల రోజును సెలవు దినంగా కాకుండా ఒక పండగల భావించి ప్రతి ఒక్క పట్టభద్రులు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వేయాలని పేర్కొన్నారు. ఓటు వేయడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ బంధుమిత్రులకు, స్నేహితులకు ప్రతి ఒక్క ఓటరికి ఓటు విలువ తెలియజేయడంతో పాటు, ఓటును తప్పకుండా వేసి ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని వారు తెలిపారు. ప్రజాస్వామ్యంతో రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధమని దానిని వృధా చేసుకోవద్దని అన్నారు. ఓటు మన ఆయుధమని, ఒక్క బాధ్యత కలిగిన పౌరుడిగా ఓటును వినియోగించుకుని ప్రజల కు మేలు చేసే సరైన వ్యక్తినీ ఎన్నుకోవాలని వారు సూచించారు.

## అర్ధరాత్రి ఆకస్మిక జోరు వానతో తడిసి కొట్టుకుపోయిన ధాన్యం

**– మొలకలెత్తడంతో ఆందోళనలో రైతులు**



రాజపేట, మే 23(తీన్మార్ న్యూస్): రాజపేట ఐకెపి సెంటర్లో రైతులు పోసిన ధాన్యం కుక్కలు బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన అకాల భారీ వర్షంతో తడిసి కొట్టుకుపోయింది. గురువారం ఉదయం రైతులు పరిస్థితిని వెళ్లి పరిస్థితిని చూసి ఆందోళన చెందారు. ధాన్యం కుప్పలు వర్షానికి కొట్టుకుపోయిన నీటిలో మునిగిన పరిస్థితిని చూసి కంటనీరు పెట్టుకున్నారు. నిర్వహణ లోపంతో ధాన్యం కొనుగోలు ఆలస్యంగా జరుగుతుం దని, గన్ని బ్యాగుల కొరత రవాణా పై నిర్లక్ష్యం ఇతర కారణాలతో ధాన్యం పోసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన వరి పంట విక్రయించే సమయంలో దినదినగండం గా మారిందని రైతులు ఆందోళన చెందుతూ ఆగ్రహిస్తున్నారు. రాజపేట ఐకెపి కేంద్రంలో ధాన్యం కుప్పలు పోసిన రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు రేగు సిద్ధులు డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి అర్కాల గాల్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం



రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): రాజాపేటలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల చల్లూరు గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ ఆర్కాల రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, పార్టీ అధికారం పోగానే అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం అందరికీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అయిన విషయాన్ని మండల పార్టీ టిఆర్ఎస్ నాయకులు అందరూ చర్చించి గాల్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముక్తకంఠంతో ఏకీభవించి తీర్మానం చేశారు. ఇట్టి తీర్మానాన్ని అధ్యక్షులు రామ్ రెడ్డి ద్వారా అధిష్టానానికి పంపించారు. తక్షణమే అధిష్టానం పార్టీ నుండి గాల్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని రాజపేట మండల టిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ ఫోన్ ద్వారా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కి తెలియజేసారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రాజాపేట, మే 23(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్యాలెన్స్ లో సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా కోరుతూ రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రంగోల శ్రీను, పుల్లంగారి పోచయ్య, పింటుకూరు మహేష్, గోలన ప్రశాంత్, తాళ్లపల్లి శ్రీకాంత్, రాజ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం, మే 23(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు తెలంగాణ టైగర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులు గురువారం రోజు నగరంలోనీ వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘరెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 23(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన జంగం ఆంజనేయులు, రోడ్డు ప్రమాదంలో గాయపడి వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతు న్నాడు. గ్రామ సర్పంచ్ వెంకటస్వామి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి గురువారం సుధా నర్సింగ్ హోమ్ ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణా లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# గడ్డం ఉషన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్, మే 23(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, గుంటిపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం ఉషన్న అనారోగ్య కారణంగా మృతి చెందారు విషయం తెలుసుకున్న ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.4000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల, రఘు గౌడ్, డైరెక్టర్ రాములు, ఎద్దుల మాసన్న, ఎద్దుల ఆంజనేయులు, ఎస్ వెంకటన్న, ఎస్.రాముల, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# 'రూమ్ టు రీడ్ కు అనూహ్య స్పందన

కరీంనగర్: విద్యాబోధనే కాదు, కావాల్సిన కథలు, విని గత చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంది. అందుకు రోజులో కొంత సమయాన్ని నైపుణ్య పెంపు, లేదా వికాస వృద్ధికి కేటాయిస్తే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఈ రోజుల్లో ఇంటింటా కంప్యూటర్, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ఏదో ఒకటి ఉంటున్న నేపథ్యంలో పఠనా నైపుణ్యాలు పెంచే వెబ్ సెట్లు రూపుదిద్దుకున్నాయి.ఆన్లైన్ గేములకు అత్తుకుపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను కథలు చదివేలా ప్రోత్సహించాలి. పాఠ్య పుస్తకాలలోని పాఠాలను కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకొని చదువుకోవచ్చు.పఠానాసక్తి పెంచాలనే రూమ్ టు రీడ్ సంస్థ లిటరసీ క్లౌడ్ వెబ్సైట్ రూపొందించింది. ఇందులో ఎనిమిది భాషల్లో ఉన్న కథలను పొందుపర్చింది. ఈ కథలను చదవడంతో ప్రాథమిక దశలో విద్యార్థుల్లో మౌఖిక భాషా వికాసం, అభ్యసనాసామర్థ్యం వృద్ధిచెందుతుంది.'రూమ్ టు రీడ్' సంస్థ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ సమన్వయంతో వేసవి సెలవుల్లో నచ్చిన కథలు చదివేందుకు లిటరసీ క్లౌడ్ వెబ్ సైట్ ను అభివృద్ధి చేశారు. మౌఖిక భాషాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల పెంపు, విషయ అవగాహన శక్తి పెంపొందించుకోవడానికి ఇది దోహదపడుతుంది. పిల్లల స్థాయిని బట్టి ఆకర్షణీయ బొమ్మలతో హిందీ, ఆంగ్లంతోపాటు ఎనిమిది భాషల్లో 1200 పైచిలుకు పుస్తకాలను వెబ్సైట్లో ఉంచారు. ఆంగ్లంలో 406, తెలుగులో 117, మరాఠీ, హిందీ, గుజరాతీ, కన్నడ భాషల్లోనూ కథలను ఉంచారు. గూగుల్ సెర్చ్ ష్త్రబిబిజూబ:// బబిజీణతినిణ.శ్రీతిబివతీజీఞఎఞశ్రీనీబీట.నీతీణ/ వెబ్ సైట్ ను ఓపెన్ చేయాలి. ఇందులో కోరిన భాషలో కథల పుస్తకాలను ఎంచుకొని చదువుకోవచ్చు. అనంతరం సంబంధిత కథను ఇతరులకు చెప్పడం, బొమ్మలు గీయడం, వ్యాక్యాల్లో రాయడం ద్వారా విద్యార్థి భాషా నైపుణ్యాన్ని పెంచుకోవచ్చు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల వాట్సాప్ గ్రూపులో ఈ వెబ్సైట్పై అవగాహన కల్పించి ఉపయోగించుకునేలా చూడాలి. తల్లిదండ్రులు కూడా ఈ కథలను వినడానికి మొబైల్ ఫోన్లను పిల్లలకు ఇచ్చి పర్యవేక్షించాలి. ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి కూడా కథలు వినవచ్చు.కరోనా సమయంలో పాఠశాలలు మూతపడి పిల్లలు చదువుకు దూరమవుతున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా విద్యావంతులు వినూత్న ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు శతక పద్యాలను ఆడియో రికార్డింగ్ చేసి కృత్య పత్రాలు తయారు చేశారు.విద్యా శాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎస్ఈఆర్టీ) ఆధ్వర్యంలో పుస్తకాలలోని పాఠాలను రికార్డింగ్ చేసి విద్యార్థులకు అందుబాటులో వెబ్సైట్లో పెట్టారు. కేబీ. శర్మతోపాటు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్తోపాటు కొందరు తెలుగు పండితులు, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను ఆడియో రికార్డింగ్ చేశారు. పాఠ్య పుస్తకంపై ఉండే క్యూఆర్ కోడ్ సహాయంతో పాఠాలను వినవచ్చు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 1,19,680, జగిత్యాల జిల్లాలో 1,31,948, పెద్దపల్లి జిల్లాలో 84,069, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 65,466 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారు. వేసవిలో బాలల అభ్యసనాసామర్థ్యం పెంచేందుకు, ఆసక్తి ఉన్న కథలను చదివించడం.. వినేలా చూడాలని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యార్థులు ఏ రోజుకారోజు కొత్త కథను వినేందుకు రూమ్ టు రీడ్ సంస్థ టోల్ ఫ్రీ నంబర్ ను ప్రకటించింది. 040-4520-9722 నంబర్ కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు అభిరుచి కల్గించే తెలుగు కథలు వినవచ్చు. లిటరసీ క్లౌడ్ వెబ్సైట్, క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని శ్రవణ, పఠనా నైపుణ్యాలను పెంచుకోవచ్చు

# తెరపైకి మరో రియల్ మోసం

మెదక్,: వాళ్లంతా పైసా పైసా కూడబెట్టి రాజధాని నగరానికి సమీపంలో ఉన్నదని ఓ వెంచర్లో ఫ్లాట్లు కొనుగోలు చేశారు. విక్రేతలు ఫ్లాట్ల గురించి వివరించి, మురికినీటి కాల్వలు, పార్కులు, దారుల గురించి వివరించి అమ్మేశారు. ఇప్పుడు అక్కడ ఇల్లు కట్టుకోవడానికి కొనుగోలు దారులు వెళ్లడంతో వారికి దారి లేదని ఆ భూమి యజమాని చెప్పడం ఖంగుతిన్నారు. తమకు సహాయం చేయాలని పోలీసులను ఆశ్రయించి న్యాయ పోరాటానికి దిగారు. ఈ ఘటన మేడ్చల్ మండలం గౌడవరంలో వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామంలోని 939, 1000, 1001 సర్వే నెంబర్లలోని 8 ఎకరాల 15 గుంటల భూమిని యజమానులైన ఏర్పుల ఝాన్సీ లక్ష్మీ, ఏర్పుల కృష్ణ, ఏర్పుల లక్ష్మణ్ నుంచి హనీషా హోమ్స్ సంస్థ నిర్వాహకులు ఫణిందర్, సంజీవరావు తీసుకుని వెంచర్లు వేశారు. 180, 200 గజాల చొప్పున మొత్తం 118 ఫ్లాట్లుగా విభజించారు. ఈ ఫ్లాట్లలోకి వెళ్లడానికి 1015 సర్వే నెంబర్లోని 13 గుంటల భూమిని రోడ్డుగా కొనుగోలుదారులకు చూపించారు. రాజధాని నగరానికి దగ్గరలో ఉండటం, ఫ్లాట్లు కూడా అందుబాటులో ధరలో ఉండటంతో మేడ్చల్తోపాటు హైదరాబాద్, సిద్ధిపేట, గజ్వేల్, నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ సహా పలు ప్రాంతాలకు చెందిన వారు ఇందులో ఫ్లాట్లు కొనుక్కున్నారు. మొత్తం 118 ఫ్లాట్లు అమ్ముడుపోయాయి.తాజాగా లేఔట్లో చూపిన దారిని మూసివేసి, ఆ దారిని ఉపయోగించే హక్కు ఎవరికీ లేదంటూ ఆ భూమి యజమాని హరి ప్రసాద్ అడ్డుకుంటున్నారని ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు బోరుమంటున్నారు. ఆర్మూర్కు చెందిన పరమేశ్, నగరానికి చెందిన రవీందర్, ఎటిగడ్డ కిష్టాపూర్కు చెందిన కవిత, కుత్బుల్లాపూర్కు చెందిన జయరాంతోపాటు బాలరాజు, వెంకట్ రెడ్డి, వెంకటరమణ, అశోక్, బాలరాజ్, తదితరులు ఆందోళన చెందుతున్నారు. ఫ్లాట్లు కొనేటప్పుడు చూపించిన దారికి సంబంధించి 2018లోనే ఎంవోయూ జరిగిందని, అందుకు సంబంధించిన పత్రాలను కూడా వారు చూపిస్తున్నారు. ఇప్పుడు రోడ్డు లేదంటూ ఇబ్బంది పెట్టడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.మల్లన్నసాగర్లో పోయిన భూమికి వచ్చిన డబ్బులతో ఈ ఫ్లాటు కొన్నామని కవిత తెలిపారు. అక్కడ భూమి పోయినా ఇక్కడ దొరికిందని సంతోషపడ్డామని, కానీ, రోడ్డు లేదని ఇప్పుడు ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. రోడ్డు ఉన్నదనే కదా ఫ్లాటు కొనేది.. అప్పుడు రోడ్డు ఉందని చూపించిన వ్యక్తి ఇప్పుడు గేటు పెట్టాడని, గోడ కట్టాడని అన్నారు. పైసా పైసా పోగు చేసుకుని ఇల్లు కడుదామనుకుంటే ఇబ్బంది పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. దారి కోసం ఒక్క ఫ్లాటుకు రూ. 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వాపోయారు.ఆరేళ్ల కింద ఫ్లాటు కొన్నానని, తన మిత్రుడితో కూడా 200 గజాల ఫ్లాటు ఇప్పించానని పరమేశ్ చెప్పారు. ఫ్లాటు కొనుగోలు సమయంలో హరిప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు చూపించిన రోడ్డును.. ఇప్పుడు లేదని డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రహరీ గోడ కట్టి, అక్కడికి వెళ్తే రాళ్లతో దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గౌడవెల్లి ఫ్లాట్ల యజమానుల ఫిర్యాదుపై సీఐ సత్యనారాయణ వివరణ కోరగా.. స్పందించారు. న్యాయం ఎటు వైపు ఉంటే తాము అటు వైపే నిలుస్తామని స్పష్టం చేశారు. చట్ట పరిమితులకు లోబడి బాధితులకు న్యాయం చేస్తామని వివరించారు.

# దళిత యువకుడిపై ముస్లింల దాడి

### ఖండించిన జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి

హైదరాబాద్: దళిత సామాజిక వర్గానికి చెందినటువంటి భరత్ అనే యువకుడు పై కొంతమంది ముస్లిం మతోన్మాదులు దాడి చేయటాన్ని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది. ఇట్టి విషయం పైన వరంగల్ కు చెందిన భరత్ అనే యువకుడు రామగుండంలో కార్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు అదే ప్రాంతానికి చెందిన ముస్కాన్ అనే ముస్లిం అమ్మాయి నీ ప్రేమించాడు గత రెండు సంవత్సరాల నుంచి వాళ్ళిద్దరి మధ్య సానిహిత్యం కొనసాగుతుంది. ఈనెల 14న సిద్దిపేటలోని తన అక్క బావ దగ్గరికి వెళ్తున్నాను అని చెప్పిన ముస్లిం యువతి బసంత్ నగర్ లో దిగింది దళిత యువకుడు వసంత నగర్ నుండి ఆ ముస్లిం యువతని బైక్ పై ఎక్కించుకొని కరీంనగర్ 18వ డివిజన్ పరిధిలోని రేకుర్తి షేక్ ఖాననగర్ ప్రాంతంలోని తన స్నేహితుల ఇంటికి సదరు ముస్లిం యువతని తీసుకెళ్లాడు ఇది గమనించిన రహీం మరికొంతమంది అనుచరులకు సమాచారం అందించగా వీరందరూ కలిసి ఎమ్ఐఎం పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమి నివాసానికి తీసుకెళ్లారు అక్కడ భరత్ అనే యువకుడు పై విచక్షణారహితంగా దాడి చేయడం జరిగింది.పై విచక్షణ రహితంగా దాడి చేసినటువంటి విషయాన్ని వారి అన్నగారి సహాయంతో బజరంగ్దళ్ కరీంనగర్ జిల్లా వారిని సంప్రదించగా వారు జాతీయ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితికి కూడా సమాచారాన్ని చేరవేయడం జరిగింది. వారు మేము కలిసి చట్టపరంగా పోలీసు వారికి సమాచారాన్ని అందించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయడం జరిగింది. బాధితుడికి అండగా నిల్చిన బజరంగ్దళ్ కార్యకర్తల పైన కొంతమంది ఎంఐఎం కార్యకర్తలు బజరంగ్దళ్ పైన విమర్శలు గుప్పిస్తున్నారు ఉన్మాదులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు దీన్ని కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. కరీంనగర్ జిల్లాలో దళితులపై ముస్లింల యొక్క దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఉన్మాదులకు వత్తాసు పలికే ఎంఐఎం కార్యకర్తలకు మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం నీకు నిజంగా అబ్బాస్ షమి ప్రమేయం లేకుంటే అతను ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడు. బాధితుడు బాధితులు బాధితుని యొక్క అన్న స్వయంగా అబ్బాస్ శమి అతని అనుచరులే దాడి చేసిరని ప్రత్యక్షంగా చెప్పంగా కూడా వారికి సంబంధం లేదని చెప్పి అబ్బాస్ అనుచరులు ప్రెస్ మీట్ పెట్టడం ఇది కచ్చితంగా దుండగులను కాపాడే ప్రయత్నం లాగా కనిపిస్తుంది. ఇట్టి విషయంపై గౌరవ సీపీ గారు పైన మాకు పూర్తి విశ్వాసం ఉంది నిందితులను కఠినంగా శిక్షిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాగు సంతోష్ కుమార్ శేఖర్, శ్రీకాంత్ అనిల్ న్యాయవాది అంజి న్యాయవాది చిరంజీవి దాన కిషోర్ తదితులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాయి

### ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం
### విరుచుకుపడ్డ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి



హైదరాబాద్ మే 23: రెండు రోజులుగా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు సన్నాలు, దొడ్డు ఓట్లు ఎంత రైతులు పండిస్తారో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. సన్నలు ఈ ఏడాది 14 లక్షల ఎకరాలు, 32 లక్షల దొడ్డు ఒడ్లు పండిస్తున్నారు. రైతులను ఆదుకునే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేసారు. సన్నలకు, దొడ్డు వడ్లకు కేంద్రం ఒకే ధర ఇస్తుంది. సన్నలకు ఎక్కువ డిమాండ్ ఉంది కాబట్టి మిల్లర్లు అదనపు ధర తో కొనుగోలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా జనగామ ఎన్నికల ప్రచారంలో సన్నలకు 150 బోనస్ ఇస్తాం అని అన్నారు. బాయిల్డ్ రైస్ మాత్రమే కేంద్రం తీసుకుంటున్నది.. దొడ్డు వడ్లు మాత్రమే బయిల్డ్ రైస్ వస్తుంది. 24 లక్షల మెట్రిక్ టన్నులు ఏడాదికి రేషన్ బియ్యం ప్రజలకు అందిస్తున్నాం. ఆ రేషన్ బియ్యం మిల్లర్ల వద్ద రీసైక్లింగ్ అవుతుంది. ఖఆూ ద్వారా సన్నలు ఇవ్వాలి అంటే ఇక్కడ సన్నల పంట అవసరం. గత ప్రభుత్వంలో మిలర్లతో కుమ్మక్కై వేల కోట్లు దోచుకోలేదా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం. కేసీఆర్ మొదట సన్నకు వేయమన్నారు.. తర్వాత వరి వేస్తే ఉరే అన్నారు.. కేంద్రం మెలిక పెట్టింది అని తప్పించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయన తప్పులు చేశారు, కాబట్టి మిగిలిన వారు అలానే చేశారు అనుకుంటున్నాడన్నారు.రాష్ట్రంలో సన్నాలు పండించే అవకాశాలు ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి సన్నలు దిగుమతి చేసుకుంటున్నాం. దొడ్డు వడ్లు పండించే రైతులను ఆదుకునే భాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం తప్పక ఆదుకునే ఆలోచన చేస్తుంది. రైతులను ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇవ్వాళ రైతులకు మూడు రోజులలోనే ప్రభుత్వం సేకరించిన ధాన్యం డబ్బులు వస్తున్నాయి. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుంది. గతంలో ఐదు నుంచి పది కిలోల తరుగు తీశారు. రైతులకి కాంగ్రెస్ పాలనలో లబ్ధి జరుగుతుంది. తడిసిన ధాన్యం కూడా తరుగు లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు.

# పంటల బీమా.. రైతులకు ధీమా..

### ఫసల్ బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..
### జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేయాలి
### వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి..
### అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలి..
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. పంటల బీమాతో రైతులకు ఎంతో ధీమా ఉంటుందని పేర్కొన్నారు. కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకంలో గ్రామం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా, వాతావరణ పరిస్థితుల అనుగుణంగా బీమా నిర్ణయిస్తారని తెలిపారు. దీంతో మన జిల్లాలో ఎక్కువగా సన్న కారు, చిన్న కారు రైతులు ఉన్నారని, క్లస్టర్ అప్రోచ్ ద్వారా ఎక్కువ మంది రైతులు లాభపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అలాగే సేంద్రియ వ్యవసాయము ఆధునాతన పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జెడిఏ బాలు నాయక్ పసల్ బీమా యోజన పథకం పై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు మమత, ప్రతిభ, భూంరెడ్డి ఈ పథకంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపివోలు కొమురయ్య, పిబి శ్రీనివాస్ పూర్ణచంద్రరావు, షబానా సుల్తానా, ఉద్యానవనాధికారులు బి శ్రీనివాసు, జ్యోతి, ప్రతాప్ సింగ్, శ్రీ జగన్మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు బత్తుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, భాస్కర్, వాణి, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కేడీసీసీ బ్యాంకు సందర్శన**

కరీంనగర్లోని కేడీసీసీ బ్యాంకును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. సీఈఓ సత్యనారాయణ రావు బ్యాంక్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. సీఈవో బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. కేడీసీసీ బ్యాంకు, పిఎసిఎస్ ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు దేశంలోనే ఒక రోల్ మాడల్ గా మారిందని, దీంతో అనేక అవార్డులు వచ్చాయని సీఈఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చొప్పదండి పిఏసిఎస్ దేశంలోనే అత్యుత్తమంగా నిలిచిందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్లు ప్రభాకర్ రెడ్డి, ఉషశ్రీ, పిఏసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డీజీఎంలు ఏజీఎంలు, తదితరులు పాల్గొన్నారు.


# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నూటికి నూరు శాతం పూర్తి కావాలి..

### ఇది మాన్యువల్ అని బావించి పనులు చేపట్టాలి...
### రేపటి కొరకు ఇప్పుడే సంసిద్ధంగా కావాలి.
### .అమ్మఆదర్శపాఠశాల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: పాఠశాలలో ఎటువంటి లోపాలు లేకుండా విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలతో కూడిన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు నూటికి నూరు శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సతపతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ, ఆర్ అండ్ బి. మరియు ప్రత్యేకాధి కారులతో అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనుల ప్రగతి, మంచి నీటి సరఫరా, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను బడిబాట కార్యక్రమం కొరకు ముందుగానే సంసిద్ధం గా ఉండాలన్నారు. జిల్లాలో 345 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు శ్రీకారం చుట్టగా కొన్ని పాఠశాలలో పనులలో నిర్వహించే పనులలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం ఉండడం లేదని, పనులను పూర్తిచేయడంలో అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.. మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలైన మంచి నీరు, టాయిలెట్స్ మరమ్మతులు, విద్యుత్తు పనులను చేపట్టి సత్వరం పూర్తయ్యేలా మండల ప్రత్యేక అధికారుల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల్లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. పాఠశాల గదులు, ప్రాంగణాలు ఆక్రమణకు గురికాకుండా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అమ్మఆదర్శ పాఠశాల పనుల కొరకు నిధులను సమకూర్చడం జరిగిందని,వాటిని సక్రమంగా వినియోగించి చేపట్టిన పనులు, తద్వారా వినియోగించిన నిధుల వివరాలను యంఈఓ లు, హెచ్.ఎం. లు దృవీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎంతమాత్రం ఉపేక్షించనని హెచ్చరిం చారు. ప్రభుత్వం సంకల్పించి చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను మీకు సంబంధించినవి గానే భావించాలని అప్పుడే నిర్దేశించుకున్న విజయాన్ని సాధించగలమని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టే ప్రతి పని అది ఎంత వరకు పూర్తి చేయడం జరిగింది అనే వివరాలను రికార్డులలో నమోదు చేయాలని ఆదేశిం చారు.

# 2013 లో లంచం తీసుకుంటూ దొరికిన ఉద్యోగి

### - విచారణ పూర్తి
### - 4సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష, రూ.6000/- జరిమానా



కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మే 23 (తీన్మార్ న్యూస్): 2013 సంవత్సరంలో ఒక వ్యక్తి నుండి కరీంనగర్ వ్యవసాయశాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అన్నారెడ్డి ప్రణవేందర్ రెడ్డిని 3 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. విచారణ అనంతరం నేరస్తునికి గురువారం ప్రత్యేక న్యాయమూర్తి ఎస్పిఈ & ఏసీబీ కేసులు, కరీంనగర్ కోర్టు వారు 4 సంవత్సరాల కఠిన కారాగారశిక్షతో పాటు రూ.6000/- జరిమానా విధించారు.

# ఏసీబీ దూకుడు...

**నిరుదు మొత్తం కేసులు 94**

**గత 130 రోజుల్లో 65కుపైగా కేసులు నమోదు**

**మూడు రోజుల క్రితం ఒకే రోజు 3 అధికారుల ట్రాప్**

**యావరేజ్ గా ప్రతి 4 రోజులకు ఒక కేసు**

**మున్సిపల్, రెవెన్యూ శాఖలకు చెందిన వారే ఎక్కువ**

**హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ**

**జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని**

హైదరాబాద్, మే 23: తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారి పనిపడుతోంది ఏసీబీ. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదిస్తున్న వారినే లక్ష్యంగా చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎవరీని కూడా ఏసీబీ అధికారులు విడిచిపెట్టడం లేదు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి మరీ చిక్కించుకుంటోంది ఏసీబీ. తెలంగాణలో ప్రతి నాలుగు రోజులకు ఒక ట్రాప్ కేసు నమోదు అవుతున్న పరిస్థితి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ, జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని అక్రమాస్తుల కేసు, గొర్రెల పంపిణీ స్కీమ్ లో కోట్లాది రూపాయల నిధుల మళ్లింపు గత మూడు నెలల్లోనే జరిగాయి. ఏసీబీ డైరెక్టర్ జనరల్(డీజీ)గా సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించాక తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఆయన నిత్యం జిల్లాల్లోని డీఎస్పీలతో మాట్లాడుతుండడం, సమీక్షలు నిర్వహిస్తుండడంతో వారు కూడా దూకుడు పెంచారు. రాష్ట్రంలో అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా.. 135 రోజుల్లో ఏకంగా 65 కి పైగా ఏసీబీ కేసులు నమోదు అయ్యాయి. అన్ని శాఖల్లో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. పట్టుబడుతున్న వారిలో పోలీస్, రెవెన్యూ శాఖ టాప్ లిస్ట్‌లో ఉన్నారు. పది రోజుల్లో పలువురు పోలీసులు కూడా ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారు. మీర్‌పేట్ ఎస్సై, మాదాపూర్ ఎస్సై, స్టేషన్ రైటర్, అసిఫాబాద్ ఎస్సై ఏసీబీ వలలో పట్టుబట్టారు. లంచం తీసుకుంటున్న అధికారుల ఆస్తులను కూడా ఏసీబీ పరిశీలిస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ లోతుగా దర్యాప్తు సాగుతోంది. రాష్ట్రంలో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు సంచలనం సృష్టించింది. అతడికి బినామీల పేరిటే 214 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, అత్యధికంగా జనగామ జిల్లాలో 102 ఎకరాలు, నాగర్ కర్నూల్ జిల్లాలో 39, సిద్దిపేట జిల్లాలో 7, యాదాద్రి జిల్లాలో 66 ఎకరాల వ్యవసాయ భూములున్నట్లు తేలింది. అలాగే అతడి పేరిట మొత్తం 29 ఇండ్ల స్థలాలుండగా ఏపీలోని విశాఖపట్నం, విజయనగరంలో కూడా స్థలాలున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం శివ బాలకృష్ణ ఉంటున్న విల్లాతో పాటు హైదరాబాద్‌లో 4 , రంగారెడ్డి జిల్లాలో 3 అపార్ట్ మెంట్లలో ఫ్లాట్లు ఉన్నట్టు విచారణలో వెల్లడైంది. మొత్తంగా బహిరంగ మార్కెట్ లో ఆయన ఆస్తుల విలువ రూ. వెయ్యి కోట్ల పై మాటేనని తెలుస్తోంది. ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు బంధువైన జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని గత సర్కార్ హయాంలో వందల కోట్ల ఆస్తులు కూడబెట్టిందనే ఆరోపణలున్నాయి. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు ఆమె ఇంటితోపాటు బినామీలు, బంధువులకు చెందిన ఐదు ఇండ్లలో ఏకకాలంలో సోదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంట్లో రూ.3.20 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. బహిరంగ మార్కెట్ లో వీటి విలువే రూ.20 కోట్లు ఉంటుందని అంచనా. ఆమె బినామీగా భావిస్తున్న వ్యక్తి పేరిట ధర్మసాగర్ మండలంలో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఏడు ఎకరాల్లో వెంచర్ వేసినట్లు గుర్తించారు. ఇందులో ఇంకా ప్లాట్లు అమ్మలేదని, వీటి విలువ రూ.70 కోట్ల వరకు ఉంటుందని తెలిసింది. గొర్రెల పంపిణీ స్కీమ్ లో అవినీతి ప్రకంపనలు రేపింది. ఈ స్కామ్ పై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి కామారెడ్డి వెటర్నరీ దవాఖాన అసిస్టెంట్ డైరెక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్‌డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేశ్ను అరెస్టు చేశారు. ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ పత్రాలు, బ్యాంక్ అకౌంట్లు సృష్టించి సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారని ఏసీబీ అధికారుల దర్యాప్తులో తేలింది. ఒకే రోజు ముగ్గురు అధికారులను ఏసీబీ ట్రాప్ చేసింది. ఒకే రోజు ఎస్సై, డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్టీసీ డీఎంలను ఏసీబీ ట్రాప్ చేసింది. వీటితో పాటు గొర్రెల పంపిణీ మోసాలు, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపైనా ఏసీబీ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటి వరకు జరిగిన ఏసీబీ ట్రాప్స్, అక్రమాస్తుల కేసుల్లో దొరికిన ఆఫీసర్ల లెక్కల ప్రకారం.. మున్సిపల్, రెవెన్యూ శాఖలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, మున్సిపాలిటీల్లో బిల్డింగ్ నిర్మాణ అనుమతుల నుంచి బర్త్, డెత్, ఫ్యామిలీ మెంబర్ తదితర సర్టిఫికెట్ల మంజూరు వరకు ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారు. గత సర్కార్ హయాంలో అవినీతి ఆఫీసర్లపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా, పేపర్లలో కథనాలు వచ్చినా చర్యలు తీసుకోకుండా వెనకేసుకు రావడంతో అవినీతి విచ్చల విడిగా పెరిగింది. కొత్త ప్రభుత్వంలో ఏసీబీ అధికారులు ఇలాంటి ఆఫీసర్ల భరతం పడుతున్నారు.

# ఆరుగురు ఎవరు....?

**6తర్వాత విస్తరణ...**

హైదరాబాద్: తెలంగాణలో శాసన సభ ఎన్నికలు ముగిసి దాదాపు ఆరు నెలలు కావోస్తోంది. 11 మంది మంత్రులు, ముఖ్యమంత్రి కలుపుకుంటే 12 మందితో పాలన సాగుతోంది. అసెంబ్లీ స్థానాలను బట్టి రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సహా 18 మందికి చోటు దక్కుతుంది. ప్రస్తుతం 12 మందికి అవకాశం దక్కగా, మిగతా ఆరుగురు మంత్రులు ఎవరన్న ఆసక్తి తెలంగాణ వ్యాప్తంగా నెలకొంది. పార్లమెంట్ ఫలితాలు జూన్ నాలుగో తేదీన ప్రకటించనుండటంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీఏ కూటమా, లేక ఇండియా కూటమినా అనేది తేలిపోనుంది. ఆ హడావుడి ముగియగానే రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమదైన శైలిలో తమకు మంత్రి వర్గంలో ఏ సమీకరణాలతో అవకాశం దక్కుతుందా అన్న వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ఆ ఆరుగురు అదృష్టవంతుల్లో తమ పేరు ఉండేందుకు తమ వంతు ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 64 మంది గెలిచారు. మిత్ర పక్షం సీపీఐ నుండి ఒకరు గెలిచారు. అనంతరం కాంగ్రెస్ అధిష్టానం శాసన సభ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ గా ఉండి పార్టీని నడిపించిన రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా నియమించింది. మంత్రులుగా పార్టీకి విధేయుడుగా ఉండి పని చేస్తూ వస్తున్న భట్టి విక్రమార్కను ఉపముఖ్యమంత్రిగా హస్తం పార్టీ పెద్దలు నియమించారు. ఇక మంత్రుల ఎంపిక చూస్తే పాత నేతలకు, కొత్తగా పార్టీ లో చేరిన నేతలకు సమాన అవకాశం కల్పించారు. పార్టీ విధేయులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తన స్వంత తమ్ముడు బీజేపీలోకి చేరినా.. పార్టీ మారని కోమటిరెడ్డి వెంకట రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం అమాత్యులుగా అవకాశం ఇచ్చింది. టీడీపీ నుండి కాంగ్రెస్ లో చేరిన సీతక్కకు మంత్రిగా అవకాశం దక్కింది. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ లోకి చేరిన జూపల్లి కృష్ణారావుకు, కొండా సురేఖ కు, తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అవకాశం దక్కింది. పార్టీ కష్టాల్లో ఉన్నా వీడకుండా ఉన్న పాత నేతలకు స్థానం కల్పిస్తూనే, కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా అవకాశాలు ఉంటాయన్న సంకేతం ఇచ్చేలా.. కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా మంత్రులుగా అవకాశం ఇచ్చింది. ఇందులో మంత్రిగా ఏ మాత్రం అనుభవం లేని రేవంత్ రెడ్డి ఏకంగా సీఎం కాగా, మంత్రులుగా గతంలోనే అనుభవం ఉన్న భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. ఇక ఒక్క సారి మంత్రిగా పని చేయని సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు ఉన్నారు. ప్రస్తుత క్యాబినెట్ లో 12 మంది ఎంపిక చూస్తే పది ఉమ్మడి జిల్లాలలో ఆరు జిల్లాలకు అవకాశం కల్గింది. ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు భట్టి, తుమ్మల, పొంగులేటి క్యాబినెట్ బెర్తు దక్కించుకోగా, మహబూబ్ నగర్ జిల్లా నుండి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డికి, మంత్రిగా జూపల్లికి అవకాశం కల్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి, ఉత్తమ్ లకు అవకాశం దక్కింది. వరంగల్ జిల్లా నుండి సీతక్క, కొండా సురేఖలకు అవకాశం దక్కింది. కరీంనగర్ నుండి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అవకాశం దక్కింది. మెదక్ జిల్లా నుండి దామోదర రాజనర్సింహకు అవకాశం కల్పించారు. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్ ల నుంచి, హైదరాబాద్, రంగారెడ్డిల నుండి క్యాబినెట్ లో స్థానం కల్పించలేదు. ఈ దఫా ఆరుగురు మంత్రులను క్యాబినెట్ లోకి తీసుకునే తరుణంలో ఈ నాలుగు జిల్లాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లా నుండి గెలిచిన వారిలో చెన్నూరు నుండి వివేక్, బెల్లంపల్లి నుండి ఆయన సోదరుడు వినోద్, ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ నుండి వెడ్మ భోజ్జు గెలిచారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి. ఇక నిజామాబాద్ విషయానికి వస్తే మాజీ మంత్రిగా అనుభవం ఉన్న బోధన్ నుండి పి. సుదర్శన్ రెడ్డి, జుక్కల్ నుండి తోట లక్ష్మి కాంతరావు,ఎల్లారెడ్డి నుండి కె. మదన్ మోహన్ రావు, నిజామాబాద్ రూరల్ నుండి భూపతి రెడ్డి గెలిచారు. వీరిలో నిజామాబాద్ నుండి ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి. ఇక రంగారెడ్డి జిల్లా విషయానికి వస్తే ఇబ్రహీం పట్నం నుండి మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి నుండి టి.రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ నుండి గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు నుండి మనోహర్ రెడ్డి గెలిచారు. వీరిలో గడ్డం ప్రసాద్ కుమార్ కు స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. దీంతో మంత్రివర్గ ఆశావాహుల్లో మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలోఎవరికి అవకాశం దక్కుంతుందో చూడాలి. ఇక హైదరాబాద్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవకపోవడంతో ఇటీవలి పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ,సికింద్రా బాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేశారు. ఎంపీగా గెలిస్తే ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఒక వేళ ఓడిపోతే... బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ తరపున ఎన్నిక అవుతారా..లేదా మంత్రిగా అవకాశం దక్కించు కున్నాక.. రాజీనామా చేస్తారా అన్నది వేచి చూడాలి. ఒక వేళ ఎంపీగా ఓడిపోతే... మంత్రిగా అవకాశం దక్కించుకుని ఆ తర్వాత రాజీనామా చేసి ఉపఎన్నికకు వెళ్తే దానం సుళువుగా గెలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నది హస్తం నేతల వ్యూహంగా కనిపిస్తోంది. మరో వైపు కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే.. అక్కడి నుండి కూడా మంత్రి వర్గంలో చోటుకు పోటీ ఉండవచ్చని చెబుతున్నారు. మంత్రివర్గంలో ఇప్పటి వరకు ఉన్న 12 మంది క్యాబినెట్లో సామాజిక వర్గాలుగా చూస్తే పద్మశాలి నుండి కొండా సురేఖ, గౌడ సామాజిక వర్గం నుండి పొన్నం ప్రభాకర్, బ్రాహ్మణ వర్గం నుండి శ్రీధర్ బాబు, ఎస్సీ సామాజిక వర్గం నుండి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, రెడ్డి వర్గం నుండి రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి వెలమ వర్గం నుండి జూపల్లి కృష్ణారావు, ఎస్టీల నుంచి సీతక్క. కమ్మ సామాజిక వర్గం నుండి తుమ్మల కు స్థానం కల్పించారు. ఓసీల నుండి ఏడుగురు, బీసీల నుండి ఇద్దరు, ఎస్సీల నుండి ఇద్దరు, ఎస్టీ ల నుండి ఒక్కరికి అవకాశం దక్కింది. ఆరు బెర్తులకు జిల్లాల వారీగాను, సామాజిక వర్గాల కూర్పు వంటి అంశాలు కీలకం కానున్నాయి. అంతే కాకుం డా..మైనార్టీలకు చోటు కల్పించాల్సి ఉంది. అంతే కాకుండా.. మిత్ర పక్షమైన సీపీఐని క్యాబినెట్లోకి ఆహ్వానిస్తారా అన్నది తేలాల్సి ఉంది. అంతే కాకుండా కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం సైతం మంత్రి వర్గంలో చేరేందుకు సంకేతాలు పంపడం విశేషం. ఇలాంట పరిస్థితుల్లో మిగతా ఆరు మంత్రివర్గ స్థానాల్లో నుండి ఎవరికి అవకాశం దక్కుతుందా అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేలు, కొత్తగా పార్టీలో చేరిన వారు, తమ సామాజిక వర్గానికి చోటు ఇవ్వాల్సిందే అని కోరుతున్న హస్తం ఎమ్మెల్యేలు తమకు అను కూలమైన సమీకరణాలతో పార్టీ పెద్దలను ఒప్పించే ప్రయత్నాలు వేగిరం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఈ మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చన్న భావంతో.. అటు సీఎం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ అగ్ర నేతల ఆశీర్వాదం కోసం తమదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. చివరకు ఆ ఆరుగురు అదృష్టవంతులెవరో పార్లమెంట్ ఎన్నికల ఫలతాల తర్వాతే తేలనున్నట్లుగాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

# వ్యవసాయానికి సాయమెలా...?

హైదరాబాద్: ఈ సారి రుతుపవనాలు ముందస్తుగా పలకరిస్తాయని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఇక రైతులంతా సంబురాలు చేసుకుంటున్నారు. గత పాలకుల మాటలు నమ్మి వ్యసాయాన్ని ఆగం చేసుకున్న రైతాంగం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ పై గంపెడాశలు పెట్టుకుంది. రైతు బంధు, రైతు రుణమాఫీ అంటూ ప్రకటనలకే పరిమితమైన నాటి బీఆర్ఎస్ సర్కార్ హయాంలో వ్యవసాయం కొరకరాని కొయ్యగా మారిపోయింది. తెలంగాణలో వ్యవసాయం అంటేనే పట్టింపు లేకుండా పోయింది. ముఖ్యంగా కేసీఆర్ పదవి దిగే ముందు మూడు సంవత్సరాలలో రైతులు మరింతగా ఆగం అయ్యారు. ఈ మూడేళ్లుగా ప్రతి సీజన్ లో న్యూస్ పేపర్లలో పెద్ద ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకోవడం తప్ప రైతులకు చేసిందేమీ లేదని నాటి కాంగ్రెస్ విమర్శిస్తూ వచ్చింది. పైగా రైతులు పండించిన పంటను కేంద్రమే కొనాలంటూ రైతులకు అందని సాయం అంతా కేంద్రం తీరుతోనే అని తెలివిగా కేంద్రం మీద నెట్టేసి చేతులు దులిపే?కున్నారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్. ప్రతి వర్షాకాలం సీజన్ లో ప్రభుత్వమే రైతులకు ఈ పంటలు వేసుకోమని, ఆ పంటలు వేసుకోమని చెప్పి తీరా నష్టం వస్తే పట్టించు కోకుండా ఢిల్లీ స్థాయిలో రైతు దీక్షలు చేపట్టి వచ్చారు కేసీఆర్. అయినా కేంద్రాన్ని ఒప్పించలేక పోయారు అప్పట్లో దొడ్డు వడ్లు పండించవద్దని రైతులకు చెప్పింది బీఆర్ఎస్ సర్కార్. అయితే సన్నవడ్లు పండించిన రైతులకు కనీసం మద్దతు ధరనైనా ఇప్పించలేక చేతులెత్తేసింది. ఇంకోసారి వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా పప్పులు, నూనె గింజలు సాగు చేయాలని చెప్పింది. అక్కడిదాకా బాగానే ఉంది. అందుకు అవసరమైన విత్తనాలు తెప్పించలేకపోయింది బీఆర్ఎస్. అయినప్పటికీ నాటి సర్కార్ మాటలు నమ్మిన రైతులు పప్పులు, నూనెగింజలు, పండ్లు, కూరగాయలు సాగుచేశారు. మళ్లీ ఎప్పటిలాగానే వాళ్లను మార్కెటింగ్ సమస్య వెంటాడింది. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి మోసపోయిన రైతాంగం మళ్లీ వరి పండించే దిశగా అడుగులు వేశారు. పైగా ముందస్తు సాగు అంటూ ఓ సరికొత్త ప్రతిపాదన చేసింది బీఆర్ఎస్ సర్కార్. కానీ వర్షాలు ఆలస్యంగా రావడంతో కనీసం రైతులు నార్లు పోసుకు నేందుకు ప్రాజెక్టులనుంచి నీళ్లు ఇవ్వకపోవడంతో ముందస్తు ప్రతిపాదన కూడా బెడిసికొట్టింది. 2021 వానకాలంలో సన్నాల సాగు పెంచాలనే లక్ష్యంతో దొడ్డు రకం వడ్ల సాగుపై రాష్ట్ర సర్కారు ఆంక్షలు విధించింది. సన్నాలు అధికంగా పండిస్తే క్వింటాకు అదనంగా రూ.100 చొప్పున చెల్లిస్తామని నాటి సీఎం కేసీఆర్ స్వయంగా ప్రటించారు. దొడ్డు రకం విత్తనాల సప్లై కూడా తగ్గించడం, మంత్రులు, ఎమ్మెల్యేల దగ్గరనుంచి కలెక్టర్లు, ఏఈవోల దాకా ప్రచారం చేయడంతో ఆ ఏడాది రైతులు24 లక్షల ఎకరాల్లో సన్నరకాలు సాగు చేశారు. కానీ దొడ్డురకాలతో పోల్చినప్పుడు సన్నరకాలకు చీడపీడలు ఎక్కువ కావడంతో పెట్టుబడులు పెరిగాయి. తీరా దొడ్డు వడ్లతో పోల్చినప్పుడు ప్రతి ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడి తగ్గిపోయింది. దీనితో సన్నవడ్లకు క్వింటాల్ కు రూ.400 నుంచి రూ.500 వరకూ అధికంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చే రూ. 100 ఎక్కువ ఇస్తామని చెప్పిన నాటి సీఎం కేసీఆర్ ఆ హామీని సైతం నిబెట్టుకోలేకపోయారు. దీంతో రైతులు ఎప్పట్లాగే దొడ్డు వడ్లకు మొగ్గుచూపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్క కంది తప్ప మిగిలిన మెట్ట పంటలు సగటు విస్తీర్ణం కంటే తగ్గిపోతూవసున్నాయి. ఒకప్పుడు సగటున 5 లక్షల ఎకరాల్లో సాగయ్యే పల్లి 40 వేల ఎకరాలకు, 3.75లక్షల ఎకరాల్లో సాగయ్యే పెసర 2 లక్షల ఎకరాలకు, 7.5లక్షల ఎకరాల్లో సాగయ్యే సోయాబీన్ 1.5 లక్షల ఎకరాలకు పరిమితయ్యాయి. ఇక మక్క మీద గత సర్కారు కత్తి గట్టింది. మక్కలను కొనేది లేదని చెప్పడంతో ఒకప్పుడు14 లక్షల ఎకరాల్లో సాగయ్యే మక్క సగానికి సగం తగ్గిపోయింది. ఇక మిర్చి 2 లక్షల ఎకరాల్లో, కూరగాయలు లక్ష ఎకరాల్లో, అన్ని రకాల పండ్ల తోటలు కలిపి 5లక్షల ఎకరాలకే పరిమితయ్యాయి 2023లో ఎంతో ఆర్భా టంగా కేసీఆర్ సర్కార్ 'పెట్టుబడి తగ్గాలే..దిగుబడి పెంచాలే' అంటూ ఓ ఆకర్షణీయ క్యాప్షన్ తో వచ్చింది. దీని కోసం నాటి వ్యవసాయశాఖ మంత్రి పలువురు ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్లి మరీ అధ్యయనం చేసి వచ్చారు.

ప్రతి క్లస్టర్ లో 400 ఎకరాలలో డైరెక్ట్ సీడింగ్ పద్ధతిలో వరిని ప్రతి జిల్లాలో 5 వేల ఎకరాలలో హైడెన్సిటీ కాటన్ సాగుచేయాలని నిర్ణయించారు. దీనివల్ల కూలీల ఖర్చు, విత్తనాలు, ఎరువుల వాడకం తగ్గి రైతులకు పెట్టబడి ఖర్చులు భారీగా అవుతాయని ఊదరగొట్టేశారు. అయితే హైడెన్సిటీ ప్లాంటింగ్ విధానం ఆచరణలో విఫలం అయింది. పైగా ఫీల్డ్ లెవెల్ లో రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించడం, సమీకరించడంలో వ్యసాయ శాఖ ఫెయిల యింది. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయంపై దృష్టి సారించి, రైతులకు పంట సాయం అందించి వారు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తుందనే ఆశతో ఉన్నారు రైతులు

## కబ్జా అవుతున్న ప్రభుత్వ భూమిని రక్షించండి

**– ఆర్డీవో ను కోరిన కాలనీ వాసులు**

జగిత్యాల: సారంగా పూర్ మండలంలోని నాగునూర్ గ్రామంలో ఎస్సి కాలనీలోని ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని ఆ కాలనీ వాసి బిట్ల రమేష్ జగిత్యాల ఆర్డీవో ను కోరారు. బుధవారం జగిత్యాల ఆర్డీవో కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. 1983– 84 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వం నాగునూర్ గ్రామంలోని నిరుపేద ఎస్సిల కోసం సర్వే నెంబర్ 158 లో ఇండ్లు నిర్మించి ఇచ్చిందన్నారు. అలాగే భవిష్యత్ అవసరాల కోసం కొంత స్థలాన్ని ప్రభుత్వం వదిలిపెట్టిందన్నారు. ఇటీవల కొందరు ఇదే కాలనీ వాసులు మిగిలివున్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఇదే విషయంపై మార్చి 6న సారంగాపూర్ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే ప్రభుత్వ భూమి ఆక్రమణల నుంచి కాపాడాలని ఆర్డీవోను ఆ కాలనీ వాసి బిట్ల రమేష్ కోరారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టండి

**– ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలి**

**– 200 రోజులు ఉపాధి పని కల్పించాలి**

**– తాసిల్దార్ కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి**

దేవనకొండ మే 23: గత ఖరీఫ్,రబి సీజన్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువుని నెలకొని రైతాంగానికి తీవ్ర నష్టాన్ని చూపిందని. ఈ నేపథ్యంలోనే మండలంలోని రైతులు ,రైతు సంఘాలు డిమాండ్ మేరకు మండలాన్ని కరువు ప్రకటించి పరిహారం అందజేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు డిమాండ్ చేశారు బుధవారం నాడు స్థానిక తహసిల్దార్ కు కరువు సమస్యలపై వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వీరశేఖర్,అశోక్ లు మాట్లాడుతూ గత సంవత్సరం కరువు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని ఎకరాకు వేలకు వేల పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర నష్టం చవిచూసారని అయితే ప్రభుత్వం మాత్రం అరకోర సహాయంతో రైతులకు న్యాయం చేయలేదని ఎకరాకు 20 వేల పరిహారం తో రైతులకు కాస్తయినా న్యాయం జరిగేదని వారి పేర్కొన్నారు. అదేవిధంగా కరువు ప్రకటించిన ప్రాంతాల్లో కరువు సహాయక చర్యల్లో భాగంగా ఈ ఖరీఫ్ మరియు రబీ సీజన్లో రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం సరఫరా చేయాలని తద్వారా రైతాంగని ఆదుకోవాలని వారి కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలు,మందుల బెడద నుండి రైతులను కాపాడుకునేందుకు అధికారులు నిత్యం విత్తనాలు, ఎరువులు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు అదేవిధంగా పూర్తిగా వ్యవసాయ పనుల మీద ఆధారపడుతున్న కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని 200 రోజుల పని దినాలు కల్పించాలని వారు కోరారు ఈ సందర్భంగా తాసిల్దారు గారు మాట్లాడుతూ ఈ సమస్యలపై ఉన్నతా అధికారులకు విన్నవించి పరిష్కారానికి తగు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామాంజనేయులు ,రాముడు, నాగన్న ,వీరంజి తదితరులు పాల్గొన్నారు

## భర్త వివాహేతర సంబంధం

సిద్దిపేట, మే 23: సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన పోలీసు అధికారి పరాయి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న విషయం సిద్దిపేట జిల్లాలో కలకలం అయింది. ఈ విషయం తెలిసిన పోలీసు భార్య పలుమార్లు భర్తని అక్రమ సంబంధం మానేయాలని మందలించినా ఆయన వ్యవహారంలో మార్పు లేదు. దీంతో విసుగు చెందిన భార్య తన భర్త పని చేస్తున్న పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించింది. బంధువులతో కలిసి ధర్నా నిర్వహించింది. సిద్దిపేట జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా గోపాల్ పూర్ కు చెందిన ఎస్సై మేడిద నాగరాజుకు ఇదే గ్రామానికి చెందిన మానసకు పది సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. అంత సవ్యంగానే సాగిపోతోందనుకొనే సమయంలో గత కొంత కాలం నుండి భర్త వ్యవహార శైలిలో మార్పు కనిపించిందని.. తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధంలో ఉన్నారని గుర్తించినట్లుగా భార్య వెల్లడించింది. ఆ సంబంధం మానుకోవాలని భర్తకు చెప్పి చూసినా అతడిలో మార్పు రాలేదని స్థానికులు తెలిపారు. నాగరాజు సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మానస తన కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించింది. తనకు తన భర్త పిల్లలు కావాలని ఆందోళన చేసింది. తనపై లేనిపోని నిందలు వేసి అత్తమామలు తనను వేధిస్తున్నారని మానస ఆరోపణలు చేసింది. తన భర్త తన పిల్లలు తనకు కావాలని లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని విలపించింది. ఎస్సై నాగరాజు గురించి పైఅధికారులకి ఫిర్యాదు చేసినా స్పందన లేదని తనకు న్యాయం చేయాలని మానస డిమాండ్ చేసింది.

## లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు ముగింపు

యాదాద్రి: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న.. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా స్వామి వారి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నేడు శ్రీ స్వామివారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో శతకడాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం సాయంకాలం సేవా కార్యక్రమాలు ఉంటాయి. ఉదయం నృసింహ మూల మంత్ర హోవనములు మహా పూర్ణాహుతి సహస్ర కళాశాభిషేకం.. సాయంత్రం నృసింహ జయంతి,నృసింహ ఆవిర్భావం తో ఉత్సవాలకు పరిసమాప్తి పలకనున్నరు అర్చకులు. ఓవైపు వేసవి సెలవులు కావడంతో హైదరాబాద్ సహాయం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులంతా జయంతి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో కొండెక్కిన చికెన్ ధరలు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో మాంసప్రియులకు బ్యాడ్ న్యూస్. ఏపీ, తెలంగాణలో చికెన్, మటన్ ధరలు కొండెక్కాయి. గత వారం వరకూ రూ.200 ఉన్న కిలో చికెన్... రూ.300లకు చేరుకుంది. ఎండలు ఎక్కువగా ఉండడం, కోళ్ల దాణా ధరలు పెరగడంతో ఉత్పత్తి తగ్గిందని ఫౌల్ట్రీ రైతులు అంటున్నారు. కోళ్ల ఉత్పత్తి తగ్గడంతో మార్కెట్ లో డిమాండ్ పెరిగి, ధరలు భారీగా ఉన్నాయని వ్యాపారులు అంటున్నారు. అయితే పెరిగిన ధరలతో తమకు నష్టమేనని చికెన్ వ్యాపారులు అంటున్నారు. ధరలు పెరగడంతో విక్రయాలు తగ్గుతున్నాయని వాపోతున్నారు. ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు క్వాంటిటీ తగ్గిస్తున్నారు. కిలో తీసుకునే వాళ్లు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారని వ్యాపారులు అంటున్నారు. ఏపీ, తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎండలు ఎక్కువగా ఉండడంతో కోళ్ల ఉత్పత్తి తగ్గిందని ఫౌల్ట్రీ వ్యాపారులు అంటున్నారు. ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో కోళ్లు భారీగా చనిపోయాయని ఫౌల్ట్రీ రైతులు తెలిపారు. ఏప్రిల్ నెలలో కేజీ చికెన్ ధర రూ.200 నుంచి రూ.250 వరకు నడిచింది. కోళ్ల దాణా ధరలు పెరగడంతో కోళ్లు పెంపకాన్ని తగ్గించారు రైతులు. ఈ కారణాలతో చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. చికెన్ ధరలు రూ.300లకు చేరితో... మటన్ ధరలు మరింత మంట పుట్టిస్తున్నాయి. కొద్ది రోజుల వరకు కిలో రూ.700 పలికిన మటన్ ధర ఇప్పుడు రూ.900 వరకు చేరింది. మండీ మార్కెట్ జీవాల రేట్లు పెంచేయటంతో మటన్ ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. మేకలు, పొట్టేళ్ల ధరలు అమాంతం పెంచేశారని చెబుతున్నారు. చికెన్, మటన్ ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు ముక్క ముట్టుకోవాలంటే కాస్త ఆలోచిస్తున్నారు. అయితే పెరిగిన ధరలు త్వరలోనే మళ్లీ తగ్గుముఖం పట్టాలని కోరుతున్నారు. హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో గత వారం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.250 నుంచి రూ.280 వరకు పలికింది. ఇప్పుడు ఈ ధర ఏకంగా రూ. 300కు చేరుకుంది. మరో 15 రోజుల పాటు చికెన్ ధరలు ఇలానే ఉంటాయని మాంసం వ్యాపారులు చెబుతున్నారు. ఎండలు, వాతావరణ మార్పులతో కోళ్ల ఉత్పత్తి తగ్గిందని, దాణా, రవాణా ఖర్చులు కూడా పెరిగాయంటున్నారు.



జూన్ వరకు ఈ పరిస్థితి ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్లో గత ఆదివారం స్కిన్ లెస్ కిలో రూ.270 వరకూ ఉండగా ఇప్పు డు రూ.40 పెరిగింది. కోళ్ల దాణా, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని.. ఇవి కూడా రేట్లు పెరగడానికి కారణమంటున్నారు వ్యాపారులు. ఇప్పటికే పెరిగిన కూరగాయలు, పప్పుల ధరలకు తోడు.. కోడికూడా సామాన్యుడికి అందనంటోంది. మొన్నటి వరకు వారం రోజులకు ఒకసారి తినాలనుకునేవాళ్లు.. ఇప్పుడు ఆలోచించి మరీ తీసుకుంటున్నారు. నెలకు నాలుగుసార్లు తినేవాళ్లు రెండుసార్లు తింటున్నారు. బడ్జెట్ను దృష్టిలో పెట్టుకుని అనవసరపు ఖర్చులను తగ్గించుకుంటున్నారు. ఎవరైనా బంధువులు వచ్చినా.. నాన్వెజ్ పెట్టలేకపోతున్నామన్న బాధ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. బిర్యానీ, కర్రీపాయింట్లలోనూ గిరాకీ తగ్గిందని చెబుతున్నారు వ్యాపారులు. ఒకప్పుడు రోజూ 20 కిలోల వరకు అమ్మే వ్యాపారులు.. ఇప్పుడు 10 కిలోలతో సరిపెట్టాల్సి వస్తోందని చెబుతున్నారు. చికెన్ రేట్ల పెరుగుదలతో? రిటైల్ వ్యాపారులు కూడా డీలా పడిపోయారు. ఒకప్పుడున్నంత గిరాకీ ఇప్పుడు లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చికెన్ ధరలు పెరగడంతో రిటైల్ చికెన్ విక్రయాలు భారీగా పడిపోయాయని వ్యాపారులు తెలిపారు. వినియోగదారులు తగ్గారని, మొన్నటి వరకూ రోజుకు 20 కిలోల విక్రయాలు జరిగేవి. ఇప్పుడు 10 కిలోలకు మించడంలేదని ఓ వ్యాపారి తెలిపారు.

# భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో మనమందరం నడవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. ఎస్. దివాకర

జగిత్యాల: నాటి కాలంలో బాలబాలికల విద్య కోసం ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు పరిచిన భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో మనమందరం నడవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. ఎస్. దివాకర అన్నారు. భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా ఐడీవోసీలో బుధవారం రోజున ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం పాలనలో సమాజంలోని రుగ్మతలను పారద్రోలెందుకు బాలికల విద్య, మూఢ నమ్మకాలకు వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. హరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టి హరిజనోద్ధరుడిగా పేరు సంపాదించారు. వెంకయ్య, రంగమాంబ దంపతులకు మే 22, 1888 రోజున రెండవ సంతానంగా భాగ్యరెడ్డి జన్మించారని అన్నారు. ఆయన విద్యాభ్యాసం అనంతరం సమాజంలోని రుగ్మతలను పారద్రోలెందుకు బాలికల విద్యాభ్యాసానికి జననేత్ర మండలిని స్థాపించి మొట్టమొదటి పాఠశాలను 1910 లో స్థాపించారని తెలిపారు. అంటరానితనం నిర్మూలనకు మాన్య సంఘం ఏర్పాటు చేసి వారిని చైతన్య పరిచే విధంగా సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. భజన మండళ్లు, రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయన కాలంలోనే జోగిని వ్యవస్థను నైజాం ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఆయన చేసిన కృషిని గుర్తించి ఆర్య సమాజ్ వారు వర్మ అనే బిరుదును ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈ. డి. లక్ష్మీ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయం వివిధ విభాగాల పర్యవేక్షకులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల కట్టడికి జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు..

### క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ..
### దుకాణాల్లో ఏజెంట్లు మధ్యవర్తుల ముసుగులో
### కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం: నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.

నకిలీ, కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్దానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణా దారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరంతో పాటు మండలల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపునకు సహకరించాలి

### ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాస్ రావు

నందికొట్కూర్ : ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపునకు ప్రజలు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు సహకరించాలని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు కోరారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నందికొట్కూరు అసెంబ్లీ నియోజక వర్గాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పార్టీల నాయకులతో ఎన్నికల అధికారి దాసు. డీఎస్పీ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటైన సమవేశంలో వారు మాట్లాడారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించకుండా అధికారులకు సహక రించాలని వారు కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ కూడదన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు నివారించేందుకు నందికొట్కూర్ లో సెక్షన్-144 అమలులోకి తీసుకొచ్చామన్నారు. ప్రశాంతతకు భంగం కలిగించే అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ఈ సహేతుకమైన ఆంక్షలను అమలు చేయడం తప్పనిసరి అయిందన్నారు. తమ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై ఐపీసీ సెక్షన్ 188 నిబంధనల ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. 144 సెక్షన్ ఉత్తర్వులను డివిజనల్, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, పోలీసుస్టేషన్లలో నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తామన్నారు. ఎన్ని కల ఫలితాల దృష్ట్యా ముందస్తు ఆదేశాల్లో భాగం ఎక్కడ కూడా బాణాసంచా కాల్చడం గాని డీ జే లు పెట్టుకోవడం గానీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల నియమావళి, నిబంధ నలు ఉల్లంఘిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలు తెలిజేశారు. అనుమతులు లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు, విజయోత్సవర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యా ఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, వదంతులు ప్రచారం చేయడం నేర మని, ఆ విధంగా ప్రవర్తిచేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎన్నికల వివిధ మండలాల తాసిల్దార్లు. సీఐలు విజయభాస్కర్ ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు

నంద్యాల మే, 23: నంద్యాల జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్, కలెక్టర్ అధ్యక్షతన ఇసుక అక్రమ త్రవ్వకాలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. దిగువ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి అక్రమ ఇసుక రవాణా పై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తాసిల్దారులు రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులచే ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ త్రవ్వకాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పర్మిట్ లేని ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను సీజ్ చేసేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఉప రవాణా అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళల్లో నంద్యాల పట్టణ సమీపంలోని కుందూ నదిలో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు అక్కడి పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కెసిసి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గనులు మరియు భూగర్భ శాస్త్ర అధికారి రామచంద్ర, ఉప రవాణా అధికారి శివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు రఘురాం, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ బెట్టింగ్..

హైదరాబాద్ : రాష్ట్రంలో బెట్టింగ్?ల సీజన్ నడుస్తోంది. అవి ఏఖఒ బెట్టింగ్?లు అనుకుంటే మీరు పప్పులే కాలేసినట్టే. మెదక్, జహీరాబాద్ స్థానాలపై పందెం రాయుళ్లు జోరుగా బెట్టింగ్ వ్యవహారాన్ని నడిపిస్తు న్నారు. ఇప్పుడు కొంత మంది బెట్టింగ్ క్రికెట్ కోసం కాకుండా ఎక్కడ ఏ పార్టీ గెలుస్తుందని తెగ పందేలు కాస్తున్నారు. అవును ఇప్పుడు ఇలాంటి బెట్టింగులే ఎక్కువ నడుస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే చర్చ బాగా జరుగుతుంది. గెలుపు గుర్రాలపై బెట్టింగులు కాస్తున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఎప్పుడు హాట్ టాపిక్?గా మారాయి. ఈ స్థానాల్లో గెలిచే గెలుపు గుర్రలపై రాజకీయ నేతలే కాకుండా.. సామాన్య ప్రజానీకం కూడా లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నారు. రాష్ట రాజకీయా లలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా ఉంటాయి. ఏ రాజకీయ విశ్లేషకుడు కూడా ఈ స్థానాలపై ఖచ్చితమైన వివరణ ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. ఇక్కడి ప్రజలు కూడా ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఎవ్వరికి అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. అందుకే రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అందరి చూపు ఉమ్మడి మెదక్ జిల్లా వైపే వుంటుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి మెదక్ పార్లమెంట్ స్థానం1952 లో ఏర్పాడింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం 2002లో డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా ఏర్పాటై 2008లో ఉనికిలోకి వచ్చింది. 1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరవున శ్రీమతి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలుపొందగా.. 2009లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేష్ షెట్కార్ గెలుపొందారు. అప్పటి నుంచి ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారాయి. కానీ గత పది సంవత్సరాలుగా ఆ కంచుకోటను బీఆర్ఎస్ పార్టీ ఆక్రమించు కుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో సీన్ మారింది. ఈ రెండు స్థానాల్లో గెలుపొందలని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కృషి చేసింది. బీజేపీ కూడా అంతే స్థాయిలో వర్క్ అవుట్ చేసింది. గతంలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు అందరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. మిగిలిన పార్టీలు కూడా ఈ స్థానాలను సీరియస్గా తీసుకున్నారు. ఈ స్థానాలు రాష్టం లోనే ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి నీలంమధు, బీజేపీ నుండి రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుండి వెంకట్ రామ్ రెడ్డి పోటీ చేయగా.. ఇక జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ శేట్కర్, బీజేపీలో బీబీ పాటిల్, బీఆర్ఎస్ నుండి గాలి అనిల్ కుమార్ పోటీ చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్ని పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించ డానికి బాగా కష్టపడ్డాయి. ఆయ పార్టీలకు సంబంధించిన ఇతర రాష్టాల నేతలను సైతం తీసుకువచ్చి ప్రచారం చేయించడం ద్వారా ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. మే 13న ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయి. ఇదంతా ఒక వైపు అయితే, మరో వైపు తామే గెలుస్తాము అన్న విశ్వాసం రాజకీయ నాయకుల నుండి కార్యక ర్తల వరకు, సామాన్యజనం కూడా ఈ రెండు స్థానాలపై లక్షల్లో పందేలు కాస్తున్నారు. ఒకరు డబ్బులతో పందేలు కాస్తుంటే.. మరికొం దరు తమ స్థిరచర ఆస్తులను సైతం పందేల్లో పెడుతున్నారని సమా చారం. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే ఇంకో 10రోజులు వేచి చూడాల్సిందే.

# స్థలవివాదం.. 2రోజుల ఆలయం మూసివేత

వరంగల్: స్థల వివాదం ఏకంగా వనదేవతలు సమ్మక్క, సారలమ్మ ఆలయం మూసివేతకు కారణం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం, పూజారుల మధ్య తలెత్తిన వివాదం తెలంగాణ కుంభమేళా అయిన సమ్మక్క సారలమ్మ ఆలయం మూసివేతకు కారణమైంది. వరంగల్ పాత సెంట్రల్ జైలు ఎదుట ఉన్న వెయ్యి గజాల స్థలాన్ని గతంలో ప్రభుత్వం తమకు కేటాయించిందని.. ఇప్పుడు ఆ స్థలాన్ని భద్రకాళీ ఆలయానికి కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మేడారం పూజారులు ఆరోపించారు. ఆ స్థలాన్ని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజుల పాటు ఆలయం మూసివేసివేతకు నిర్ణయించారు. మే 29, 30 తేదీల్లో ఆలయానికి తాళాలు వేసి వరంగల్లోని సెంట్రల్ జైలు ఎదుట తమకు కేటాయించిన స్థలంలోనే ధర్నా చేపట్టనున్నట్లు పూజారులు తెలిపారు. వివాదానికి ప్రభుత్వమే కారణమని పూజారులు ఆరోపిస్తున్నారు. అమ్మవార్ల గద్దెల ఆవరణలో రెండు రోజుల క్రితం అర్చకులు, భాగస్వామ్య వర్గాల సమావేశం నిర్వహించారు. వరంగల్లోని మేడారం సమ్మక్క, సారలమ్మ కార్యాలయాలను ఖాళీ చేయించేందుకు ఒత్తిడి పెరుగుతోందని అర్చకులు ఆరోపించారు. ఆయా స్థలాలను అధీనంలోకి తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులపై మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తున్నారని భద్రకాళి దేవస్థానం అర్చకులు సైతం చెబుతున్నారు. వాస్తవానికి 1972లో అప్పటి మంత్రి పోరిక జగన్నాయక్ వరంగల్లో మేడారం జాతర కార్యాలయానికి స్థలం కేటాయించారు. అలాగే భద్రకాళి, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయాల నుంచి నిధులు సేకరించి 2 కోట్లతో నగరం నడిబొడ్డున కార్యాలయాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు దేవాదాయ శాఖ అధికారులపై వత్తిడి పెంచుతున్నారు. దానిని వ్యతిరేకిస్తూ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు కేటాయించిన స్థలంలో కార్యాలయాన్ని కొనసాగించాలని మేడారం అర్చకులు కోరుతున్నారు. అయితే ప్రభుత్వం తమ వాదనలను పట్టించకోవడం లేదని, ఇందుకు నిరసనగా రెండు రోజుల పాటు అమ్మవార్ల దర్శనం నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 29, 30 తేదీల్లో మేడారంలో అమ్మవార్ల దర్శనాన్ని నిలిపివేసి ధర్నా నిర్వహించనున్నట్లు సమ్మక్క, సారలమ్మ పూజారులు తెలిపారు.

# సేఫ్టీ పరీక్షల్లో పతంజలి ఫెయిల్

ముంబై: అత్యంత జనాధరణ పొందిన ప్రొడక్ట్స్ లో 'పతంజలి ప్రొడక్ట్స్' ఒకటి. ఇండియాలోనే కాదు.. విదేశాలకు కూడా పంతజలి తమ ప్రొడక్ట్స్ ను ఎగుమతి చేస్తుంటుంది. కొవిడ్ సమయంలో పతంజలి ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ కు మార్కెట్ లో తీవ్ర కొరత ఏర్పడిందంటే వాటి వాడకం ఎంత మేరకు ఉందో అర్థం అవుతుంది. అయితే, వాటిలో నాణ్యత సరిగా ఉండడం లేదని చాలా సార్లు ఆరోపణలు వస్తూనే ఉంటాయి. కొన్ని సార్లు అవి రుజువవుతుంటాయి కూడా.. 2019లో జరిగిన కేసుకు సంబంధించి అసిస్టెంట్ మేనేజర్ సహా ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ పితోర్గఢ్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. పతంజలి సోయా పప్పు ఆహార పరీక్షలో విఫలమైనందుకు ఆయుర్వేద లిమిటెడ్ కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. పితోర్గఢ్లోని బెరినాగ్లోని మెయిన్ మార్కెట్ లో లీలా ధార్ పాఠక్ దుకాణంలో సోన్ పాపిడీ (స్వీట్) గురించి ఆందోళనలు వ్యక్తం కావడంతో ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్ 2019, అక్టోబర్ 17న తనిఖీలు చేపట్టారు. నమూనాలు సేకరించి రాంనగర్ లోని కనాహా జీ డిస్ట్రిబ్యూటర్ కు, హరిద్వార్ లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ కు నోటీసులు జారీ చేశారు. ఉధమ్ సింగ్ నగర్ లోని రుద్రాపూర్ లోని స్టేట్ ఫుడ్ అండ్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ లో 2019, మే 18న ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు. సోని పాపిడీ స్వీట్ నాణ్యతగా నాణ్యత లేదని రాష్ట్ర ఆహార భద్రత శాఖకు ల్యాబ్ నుంచి 2020, డిసెంబర్ న నివేదిక అందింది. దీంతో వ్యాపారవేత్త లీలా ధార్ పాఠక్, డిస్ట్రిబ్యూటర్ అజయ్ జోషి, పతంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్ పై కేసులు నమోదయ్యాయి. విచారణ అనంతరం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006లోని సెక్షన్59 ప్రకారం పాఠక్, జోషి, కుమార్ కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.5,000, రూ.10,000, రూ.25,000 జరిమానా విధించింది. 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 ప్రకారం కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టులో సమర్పించిన సాక్ష్యాలు ఉత్పత్తి నాణ్యతను స్పష్టంగా చూపించాయని' ఫుడ్ సేఫ్టీ అధికారి స్పష్టంచేశారు. ప్రజా ప్రయోజనాల విషయంలోరాజీ పడబోమని చెప్పిన ఆయన పతంజలి తన ప్రొడక్ట్స్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

# భారీ స్కోర్లకు 'ఇంపాక్ట్' రూలే కారణం కాదు: అశ్విన్

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2024 సీజన్‌లో 250ం స్కోర్లు ఎనిమిదిసార్లు నమోదయ్యాయి. ఇప్పుడు 200 లక్ష్యమున్నా ప్రత్యర్థి జట్టు వెరవని పరిస్థితి. దానికి 'ఇంపాక్ట్' ప్లేయర్ నిబంధన కారణమని..
అదనంగా బ్యాటర్ వస్తాడనే కొందరి వాదన. దీనివల్ల ఆల్‌రౌండర్లకు సరైన న్యాయం జరగడం లేదని మరికొందరి అభిప్రాయం. భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇలాంటి రూల్‌పై సమీక్షించాలని సూచించాడు. అయితే, రవిచంద్రన్ అశ్విన్ (%గాంప్త్రుషఉఅ%) మాత్రం విభిన్నంగా స్పందించడం విశేషం. కేవలం 'ఇంపాక్ట్' రూల్ వల్లే భారీ స్కోర్లు నమోదవుతున్నాయని అనుకోవడానికి లేదని వ్యాఖ్యానించాడు. బౌలర్లు కూడా తమ బ్యాటింగ్ నైపుణ్యంపై దృష్టి పెట్టాలని సూచించాడు. ఇదే సీజన్‌లో హైదరాబాద్ 287 పరుగుల స్కోరు చేసిన సంగతి తెలిసిందే.
"ఒకవేళ ఇంపాక్ట్ రూల్ నిబంధన లేకపోయినా ఇలా భారీ స్కోరు నమోదయ్యేదే. వ్యక్తిగతంగా నేను ఈ సీజన్‌లో గమనించిన అంశాలనే చెబుతున్నా. బ్యాటర్లు చాలా ఆత్మవిశ్వాసంతో ఆడుతున్నారు. పిచ్‌లు ఎక్కడైనా సరే ప్రామాణికంగానే తయారుచేస్తారు. అందుకే, భవిష్యత్తులో బౌలర్లూ బ్యాటింగ్ చేయడానికి సంసిద్ధం కావాల్సిఉంది. బౌలింగ్ ఎలా ఉన్నా సరే.. బ్యాటింగ్ చేసే అవసరం ఉండొచ్చు. అప్పుడే మనం అనుకునే దిశగా మ్యాచ్ సాగుతుంది" అని వ్యాఖ్యానించాడు.
పరాగ్‌కు ఆ సత్తా ఉంది



"జట్టులోకి కొత్తగా వచ్చిన కుర్రాళ్లకు తమ బాధ్యతలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి. రియాన్ 17 ఏళ్ల వయసులో జట్టులోకి వచ్చాడు. ప్రతీ సంవత్సరం పరిణితి సాధిస్తూ వస్తున్నాడు. ఇప్పుడు తన పాత్ర ఏంటనే దానిపై క్లారిటీతో ఉన్నాడు. అతడి సత్తా విషయంలో ఎలాంటి అనుమానం లేదు. బెంగళూరుపై కవర్స్ మీదుగా కొట్టిన సిక్స్‌ను ఎక్కువమంది బ్యాటర్లు కొట్టలేరు. దేశవాళీలో అదరగొట్టిన అతడి టాలెంట్‌ను మరోసారి చూస్తున్నాం. తప్పకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరతాడు" అని అశ్విన్ తెలిపాడు. ఈ సీజన్‌లో రియాన్ పరాగ్ (%=ఋఖుఋ౹ఖుతీఖుస్త్ర%) 567 పరుగులు సాధించి.. ఆరెంజ్ క్యాప్ రేసులో మూడో స్థానంలో ఉన్నాడు.

# క్వాలిఫయర్ రౌండ్‌కు రాజస్థాన్

**- బౌలింగ్‌లో మెరిసిన ఆవేశ్, బౌల్ట్**
**- బెంగళూరుపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు**
**- ఫైనల్ బెర్త్‌కు రేపు సన్‌రైజర్స్‌తో ఢీ**

అహ్మదాబాద్: ఎలిమినేటర్-1లో రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు రాణించడంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు అవేశ్ ఖాన్(3/44), అశ్విన్(2/19)లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బెంగళూరు జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని రాజస్థాన్ 19 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఓపెనర్ జైస్వాల్(45), టామ్ కోలర్(20)కి తోడు రియాన్ పరాగ్(36), హెట్‌మైర్(26) బ్యాటింగ్‌లో రాణించారు. టాస్ ఓడిన బెంగళూరును ట్రెంట్ బౌల్ట్ కట్టడి చేశాడు. తొలి ఓవర్లో రెండు, మూడో ఓవర్లో 3 పరుగులే ఇచ్చాడు. అయితే.. సందీప్ శర్మ, అవేశ్ ఖాన్‌లను టార్గెట్ చేసిన కోహ్లీ(33), డూప్లెసిస్(17)లు బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. దాంతో, శాంసన్ పవర్ ప్లేలోనే బౌల్ట్‌కు మూడో ఓవర్ వేసిన బౌల్ట్ బెంగళూరు కెప్టెన్ డూప్లెసిస్‌ను ఔట్ చేసి రాజస్థాన్‌కు బ్రేకిచ్చాడు. ఆ తర్వాత కామెరూన్ గ్రీన్ (27), పాటిదార్(34)లు ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ, స్పిన్నర్ అశ్విన్ వరుస బంతుల్లో గ్రీన్(27), గ్లెన్ మ్యాక్స్‌వెల్(0)లను పెవిలియన్ పంపి బెంగళూరును దెబ్బతీశాడు. వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్(11) నిరాశపరిచినా.. చివర్లో మహిపాల్ లొమ్‌రోర్(32) బౌండరీలతో చెలరేగాడు. స్వప్నిల్ సింగ్ రాణించడంతో స్కోర్‌బోర్డు పరుగెత్తింది. స్వప్నిల్ సింగ్(9) మెరుపులతో రాజస్తాన్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు నష్టపోయి 172పరుగులు చేసింది. ఆవేశ్‌ఖాన్‌కు మూడు, అశ్విన్‌కు రెండు, సందీప్ శర్మ, బౌల్ట్, చాహల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జైస్వాల్(45), టామ్(20) తొలి వికెట్‌కు 46పరుగులు జోడించారు. ఆ తర్వాత కెప్టెన్ సంజు(17) నిరాశపరిచినా.. రియాన్(36) ఆదుకున్నాడు. ధృవ్ జురెల్(8) త్వరగా ఔటైనా.. హెట్‌మైర్(26), రువాన్ పావెల్(16నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. బెంగళూరు బౌలర్లు సిరాజ్‌కు రెండు, ఫెర్గుసన్, కరణ్ శర్మ, గ్రీన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ గెలుపులో రాజస్తాన్ జట్టు క్వాలిఫయర్-2లోకి ప్రవేశించింది. 24న చెన్నై వేదికగా సన్‌రైజర్స్-రాజస్తాన్ జట్ల మధ్య క్వాలిఫయర్-2 మ్యాచ్ జరగనుంది.



స్కోర్‌బోర్డు
%రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : విరాట్ కోహ్లి (సి)సబ్ ఫెర్రీరియా (బి)చాహల్ 33, డుప్లెసిస్ (సి)రువాన్ పావెల్ (బి)బౌల్ట్ 17, గ్రీన్ (సి)రువాన్ పావెల్ (బి)అశ్విన్ 27, రజత్ పటీధర్ (సి)రియాన్ పరాగ్ (బి)ఆవేశ్ ఖాన్ 34, మ్యాక్స్‌వెల్ (సి)జురెల్ (బి)అశ్విన్ 0, లోమ్రోర్ (సి)రువాన్ పావెల్ (బి)ఆవేశ్ ఖాన్ 32, దినేశ్ కార్తీక్ (సి)జైస్వాల్ (బి)ఆవేశ్ ఖాన్ 11, స్వప్నిల్ సింగ్ (నాటౌట్) 9, కరణ్ శర్మ (సి)రువాన్ పావెల్ (బి)స్వప్నిల్ శర్మ 5, అదనం 4. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 172పరుగులు.
వికెట్ల పతనం: 1/37, 2/56, 3/97, 4/97, 5/122, 6/154, 7/159, 8/172
బౌలింగ్: బౌల్ట్ 4-0-16-1, సందీప్ శర్మ 4-0-48-1, ఆవేశ్ ఖాన్ 4-0-44-3, అశ్విన్ 4-0-19-2, చాహల్ 4-0-43-1.
రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)కార్తీక్ (బి)గ్రీన్ 45, టామ్ కోహ్లర్ (బి)ఫెర్గుసన్ 20, సంజు శాంసన్ (స్టంప్)కార్తీక్ (బి)కరణ్ శర్మ 17, రియాన్ పరాగ్ (బి)సిరాజ్ 36, ధృవ్ జురెల్ (రనౌట్)కోహ్లి/గ్రీన్ 8, హెట్‌మైర్ (సి)డుప్లెసిస్ (బి)సిరాజ్ 26, రువాన్ పావెల్ (నాటౌట్) 16, అశ్విన్ (నాటౌట్) 0, అదనం 6. (19ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 174పరుగులు.
వికెట్ల పతనం: 1/46, 2/81, 3/86, 4/112, 5/157, 6/160
బౌలింగ్: సిమ్రన్‌జీత్ సింగ్ 2-0-19-0, సిరాజ్ 4-0-33-2, యశ్ దయాల్ 3-0-37-0, ఫెర్గుసన్ 4-0-37-1, కరణ్ శర్మ 2-0-19-2, గ్రీన్ 4-0-28-1,

# ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ టికెట్లు.. ధర ఎంతంటే?

ఐపీఎల్ 2024 ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ముగిశాయి. క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి.
మే 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఐపీఎల్ 2024 ఫైనల్ జరగనుంది. అయితే ఫైనల్ మ్యాచ్‌ను స్టేడియంలో చూడాలని చాలా మంది క్రికెట్ లవర్స్ కోరుకుంటారు. తమ అభిమాన క్రికెటర్లను నేరుగా చూసేందుకు ఆరాటపడతారు. టీ20లో ఉండే థ్రిల్, టైటిల్ విన్నింగ్ మూమెంట్స్ ఎంజాయ్ చేసేందుకు ఎదురు చూస్తుంటారు. మీరు కూడా ఫైనల్ మ్యాచ్‌కు వెళ్లాలనుకుంటే.. టికెట్లు ఎక్కడ, ఎలా కొనుగోలు చేయాలో తెలుసుకోండి.





## ఫ్రాంఛైజీల ఒప్పందం

ఐపీఎల్ ఫ్రాంఛైజీలు వివిధ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంఛైజీలు పేటీఎం ఇన్‌సైడర్‌తో అగ్రిమెంట్ చేసుకున్నాయి. కోల్‌కతా నైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీలు బుక్‌మైషోతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆర్సీబీ మ్యాచ్ టికెట్లను టికెట్‌జీనీలో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

## పేటీఎంలో ఫైనల్ మ్యాచ్ టికెట్లు

ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ టికెట్లను పేటీఎం ఇన్‌సైడర్‌లో బుక్ చేసుకోవచ్చు. ముందుగా పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్ లేదా యాప్ ఓపెన్ చేయాలి. చెన్నైలో ఫైనల్ జరుగుతుంది కాబట్టి సిటీ ఆప్షన్లలో ఆ నగరాన్ని సెలెక్ట్ చేసుకోవాలి. ఫైనల్ మ్యాచ్ ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. బై నౌ(%దీఫ్ చీూఔ%) బటన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీకు స్టేడియం లేఅవుట్ స్క్రీన్ ఓపెన్ అవుతుంది.
ఇందులో స్టేడియంలో స్టాండ్స్, సీటు సెలక్ట్ చేసుకోవాలి. టికెట్ల సంఖ్యను కార్ట్‌కి యాడ్ చేసుకోవాలి.
ఆ తర్వాత ఫోన్ నెంబర్, ఈమెయిల్ వంటి వివరాలు ఎంటర్ చేయాలి.
యాప్ లేదా వెబ్‌సైట్‌లో సూచించిన పేమెంట్ మెథడ్ ద్వారా పేమెంట్ పూర్తి చేయాలి. టికెట్ బుకింగ్ చేసేటప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ సరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏడు నిమిషాల లోపు టికెట్ బుకింగ్ ప్రాసెస్ పూర్తి చేయకపోతే, తిరిగి మొదటి నుంచి ప్రాసెస్ స్టార్ట్ చేయాల్సి ఉంటుంది. క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌కి టికెట్ ధర రూ.2 వేల నుంచి ప్రారంభం అవుతోంది. ఇక, ఫైనల్ మ్యాచ్‌కి ఒక టికెట్ ధర కనీసం రూ.3 వేలుగా ఉంది.

## కోల్‌కతాతో తలపడేది ఎవరో?

ఈ నెల 21న జరిగిన క్వాలిఫైయర్ 1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గెలిచి కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫైనల్‌కి చేరుకుంది. మరోవైపు, ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడించి రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫైయర్ 2కి చేరుకుంది. మే 24న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య క్వాలిఫైయర్స్ 2 జరుగుతుంది. దీంట్లో గెలిచిన టీమ్, ఫైనల్ చేరుకుని కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడుతుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో మే 26న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఆదివారం సాయంత్రం 7.30 గంటల నుంచి మ్యాచ్ ప్రారంభం అవుతుంది. ఈ లైవ్ మ్యాచ్‌ను స్టార్‌స్పోర్ట్స్, జియోసినిమా యాప్‌లో చూడొచ్చు.

# టీమిండియా ఈసారైనా వరల్డ్ కప్ గెలుస్తుందా..? 2007-2024 విన్నర్స్ లిస్ట్

భారత క్రికెట్‌లో ధోనీ శకం ప్రారంభమైన సంవత్సరం 2007. %మీా% ధోని సారథ్యంలో టీమిండియా 2007 టీ20 ప్రపంచ కప్‌ను ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి గెలుచుకుంది.
ఆ సమయంలో భారత్ ఈ టోర్నీలో యువ జట్టుతో అడుగుపెట్టింది. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, అనిల్ కుంబ్లే వంటి స్టార్ ఆటగాళ్లు లేకుండానే ఈ టోర్నీలో విజయం సాధించింది. స్టార్ ఆటగాళ్లు లేకుండా.. భారత్ ఛాంపియన్ అవుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ ధోని సారథ్యంలోని యువ భారత జట్టు ఫైనల్లో పాకిస్థాన్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించి.. తొలి టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది.
ఆ మ్యాచ్‌లో (2007 %ు20 ఔజ% భారతదేశం %జం% పాకిస్తాన్) గౌతమ్ గంభీర్ వీర విజృంభణ చేశాడు. 54 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్‌లతో 75 పరుగులతో తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. ఇక.. బౌలర్లలో ఆర్పీ సింగ్, జోగిందర్ శర్మ చెరో 3 వికెట్లు తీసి పాకిస్తాన్ ను కోలుకోలేని దెబ్బ కొట్టారు. దీంతో పాక్ జట్టు 152 పరుగులకే ఆలౌట్ చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ టీ20 వరల్డ్‌కప్‌ను భారత్ గెలవలేదు. ఈసారి వరల్డ్ కప్ టోర్నీని ముద్దాడాలని టీమిండియా తహతహలాడుతుంది.
రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు.. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచి 17 ఏళ్ల కలను నిజం చేయాలని భావిస్తున్నారు. అయితే.. 2007 నుండి అత్యధిక సార్లు టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకున్న జట్లు ఉన్నాయి. ఇంతకీ ఆ జట్లు ఏవో తెలుసుకుందాం. ఐసీసీ టీ 20 ప్రపంచ కప్ లో రెండుసార్లు ఇంగ్లాండ్ కప్ గెలుచుకుంది. 2010లో వెస్టిండీస్ లో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై గెలిచి మొదటిసారిగా ఇంగ్లండ్ టీ20 వరల్డ్ కప్ గెలుచుకుంది. ఆ తర్వాత.. 2022లో



పాకిస్తాన్ ను ఓడించి మరోసారి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత.. వెస్టిండీస్ కూడా రెండుసార్లు టీ20 వరల్డ్ కప్ ను సొంతం చేసుకుంది. 2012లో శ్రీలంకపై గెలిచింది. ఆ తర్వాత.. 2016లో ఇంగ్లాండ్ పై గెలిచి ట్రోఫీని ముద్దాడింది.
2007 నుంచి 2024 వరకు విన్నర్స్ లిస్ట్..
భారతదేశం (2007)
పాకిస్తాన్ (2009)
ఇంగ్లండ్ (2010)
వెస్టిండీస్ (2012)
శ్రీలంక (2014)
వెస్టిండీస్ (2016)
కోవిడ్-19 కారణంగా వాయిదా
ఆస్ట్రేలియా (2021)
ఇంగ్లాండ్ (2022)
2024..?

# ఇండోపాక్ క్రికెట్ మ్యాచ్ .. 20 వేల డాలర్లకు ఒక టికెట్

న్యూఢిల్లీ: ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటేనే హైవోల్టేజ్ గేమ్. ఇక ఆ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు క్రికెట్ అభిమానులు ఎగబడుతుంటారు.
నిజానికి ఈ రెండు దేశాల మధ్య ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. కానీ అప్పుడప్పుడు ఈ రెండు జట్లూ..ఐసీసీ టోర్నీల్లో తలపడుతుంటారు. అయితే వచ్చే నెలలో అమెరికాలో జరగనున్న టీ 20 వరల్డ్‌కప్‌లో దాయది సమరం జరగనున్నది. జూన్ 9వ తేదీన జరగనున్న ఈ మ్యాచ్‌కు ఫుల్ క్రేజీ ఉంది. ఇక ఆ మ్యాచ్ టికెట్లను భారీ ధరకు అమ్మేస్తున్నారు. ఒక్కొక్క టికెట్‌ను 20 వేల డాలర్లు అంటే సుమారు 17 లక్షలకు ఒక టికెట్‌ను అమ్ముతున్నట్లు తెలుస్తోంది. అధిక ధరలకు టికెట్లను అమ్మడాన్ని ఖండిస్తూ ఐపీఎల్ మాజీ చైర్మెన్ లలిత్ మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.
న్యూయార్క్‌లోని నాసా కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు భారీ ధరకు టికెట్లు అమ్ముతున్నారని, క్రికెట్ ఆటను ప్రోత్సహిస్తున్నారా లేక ఆ క్రీడను అడ్డుకుంటున్నారా అని లలిత్ మోదీ ప్రశ్నించారు. డైమండ్ క్లబ్‌కు చెందిన టికెట్లను 20 వేల



డాలర్లకు అమ్మడం షాక్‌కు గురిచేస్తోందన్నారు. క్రికెట్‌ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అమెరికాలో వరల్డ్‌కప్‌ను నిర్వహిస్తున్నారని, కానీ లాభాలు ఆర్జించేందుకు కాదు అని లలిత్ మోదీ తెలిపారు. అనేక వెబ్‌సైట్లు క్రికెట్ మ్యాచ్‌లకు చెందిన టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై ఇప్పటి వరకు ఐసీసీ అధికారికంగా స్పందించలేదు.

# టీమిండియా హెడ్ కోచ్ రేసులో రికీ పాంటింగ్ !



ముంబై: భారత క్రికెట్ జట్టుకు చీఫ్ కోచ్ కావాలని బీసీసీఐ ఇటీవల ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు బీసీసీఐకి చెందిన ఓ వ్యక్తి ఆస్ట్రేలియా క్రికెటర్ రికీ పాంటింగ్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆసీస్ దిగ్గర బ్యాటర్ రికీ కూడా కన్ఫర్మ్ చేశాడు. ప్రస్తుతం హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ జూన్‌లో రిటైర్ అవుతున్నాడు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం బీసీసీఐ వెతుకులాట ప్రారంభించింది. మే 13వ తేదీన హెడ్‌కోచ్ పదవి కోసం బీసీసీఐ ప్రకటన ఇచ్చింది. ఐపీఎల్ జరుగుతున్న సమయంలో బీసీసీఐ అధికారులతో తనతో కోచ్ పదవి గురించి చర్చించినట్లు రికీ తెలిపాడు. దీని గురించి రిపోర్టులు వచ్చాయని, సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు వ్యాపిస్తుంటాయని, అయితే కోచింగ్ బాధ్యతల గురించి ఓ బీసీసీఐ వ్యక్తితో సంప్రదింపులు జరిగినట్లు పాంటింగ్ తెలిపాడు. సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగానే ఉన్నా.. ప్రస్తుతం కుటుంబంతో ఎక్కువ సమయం గడిపేందుకు ఇష్టపడుతున్నట్లు 48 ఏళ్ల రికీ వెల్లడించాడు.
గతంలో 2019లో ఆస్ట్రేలియా అసిస్టెంట్ కోచ్‌గా చేశాడు. టీ20 జట్టుకు తాత్కాలిక కోచ్‌గా కూడా చేశాడు. ప్రస్తుతం 2018 నుంచి ఐపీఎల్‌లో డీసీ జట్టుకు హెడ్‌కోచ్‌గా చేస్తున్నాడు. హెడ్‌కోచ్ పాత్రను పోషించేందుకు మరో ఆసీస్ బ్యాటర్ జస్టిన్ లాంగర్, లంక క్రికెటర్ జయవర్ధనే, కివీస్ క్రికెటర్ ఫ్లెమింగ్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. భారత క్రికెటర్లలో గౌతమ్ గంభీర్ కూడా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది.

# హాకీలో శుభారంభం

**- షూటౌట్‌లో అర్జెంటీనాపై గెలుపు**

బ్యూనస్ఎయిర్(అర్జెంటీనా): యూరోప్ పర్యటనలో భాగంగా జరుగుతున్న ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్-2023-24 సీజన్‌లో భారత్ శుభారంభం చేసింది. పురుషుల హాకీజట్టు అర్జెంటీనాపై గెలుపొందగా.. మహిళల జట్టు అర్జెంటీనా చేతిలో పరాజయాన్ని చవిచూసింది. బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో పురుషుల జట్టు షూటౌట్‌లో గెలిచింది. నాలుగు క్వార్టర్లు ముగిసేసరికి భారత్-అర్జెంటీనా జట్లు 2-2గోల్స్‌తో సమంగా నిలిచాయి. అనంతరం పెనాల్టీ షూటౌట్‌లో భారత్ 5-4గోల్స్ తేడాతో అర్జెంటీనాను ఓడించింది. భారతజట్టు గెలుపులో గోల్‌కీపర్ శ్రీజేష్ కీలకపాత్ర పోషించాడు. తొలి మూడు పెనాల్టీ షూటౌట్‌లను ఇరుజట్లు గోల్స్ చేయడంతో సడెన్ డెత్‌లో భారత్ గెలిచింది. హర్మన్‌ప్రీత్, శ్రీజేశ్, సుఖ్‌జీత్ గోల్స్ చేయగా.. లలిత్ గోల్ చేయడంలో విఫలమయ్యాడు. శ్రీజేశ్ ఒక గోల్‌ను అడ్డుకోవడంతో 3గోల్స్ పూర్తయ్యేసరికి ఇరుజట్లు 2-2తో సమంగా నిలిచాయి. ఆ తర్వాత సడెన్ డెత్‌లకు దారితీసింది. ఈ పర్యటనలో భాగంగా 26న బెల్జియంతో తలపడనుంది.

**నిరాశపరిచిన మహిళలు..**

ఇక భారత మహిళలజట్టు అర్జెంటీనా చేతిలో చిత్తుగా ఓడింది. ఈ పర్యటనలో భాగంగా బుధవారం అర్జెంటీనాతో తలపడిన భారత మహిళల హాకీ జట్టు 0-5గోల్స్ తేడాతో పరాజయాన్ని చవిచూసింది. అర్జెంటీనా తరఫున జులీటా(53, 59వ ని.), అగస్టినా(13వ ని.), వలెంటినా(24వ ని.), విక్టోరియా(41వ ని.) ఒక్కో గోల్ కొట్టారు. భారత మహిళలజట్టు నూతన కోచ్ హరేంద్ర సింగ్ నేతృత్వంలో తొలిసారి యూరప్ పర్యటనకు వచ్చింది.

# అమెరికా సంచలనం

**బంగ్లాదేశ్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు**

హ్యూస్టన్(అమెరికా): టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న అమెరికా జట్టు ఆసియా జట్టు బంగ్లాదేశ్‌కు ఝలక్ ఇచ్చింది. ఇరుజట్ల మధ్య జరుగుతున్న మూడు టి20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన తొలి టి20లో అమెరికా జట్టు ఐదు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. బంగ్లాదేశ్ జట్టు 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 153పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని అమెరికా జట్టు 19.3ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 156పరుగులు చేసి గెలిచింది. హ్యూస్టన్ వేదికగా జరిగిన తొలి టి20లో టాస్ గెలిచిన ఆతిథ్య అమెరికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లు లిటన్ దాస్(14), సౌమ్య సర్కార్(20) వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ నజ్ముల్ హుసేన్ షాంటో(3) కూడా పూర్తిగా విఫలమయ్యాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**